SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ప్రతివారికీ మంచిది!
బిలీ
బార్లీ బిస్కట్లు
బిలీ బిస్కట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. కలకత్తా 4
స్టాకిస్టు వివరాలకు: దిట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్. విజయవాడ.2. PHONE 958 P.B.No 350

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESOLHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 349

నంది కంపెనీ లిమిటెడ్. పోన్. 243. టెలిగ్రామ్స్: 192718.
అందమునకు. ఆనందమునకు. గ్యారంటీకి.
అసలు బంగారు రేకు కవరింగ్ చేయబడిన
"నంది" ఆభరణములు
నంది గోల్డు కవరింగ్ వర్క్స్

విజయవాడ, శనివారం 27-3-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

"ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర అలక్ష్యాన్ని శాసనసభ చర్చించాలి"

తీర్మానంద్వారా ఈ పని చేయడం మంచిదని శ్రీ ఎ. సి. సూచన

దక్షిణ రాష్ట్రాలకు జనాభా ప్రాతిపదికపై

నైవేలీ విద్యుత్ : ఢిల్లీకి రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26 :

"ఆంధ్రప్రదేశ్ యెడల కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసిందనటానికి అనేక ఆధారాలు వున్నాయి ఈవిషయమై శాసనసభలో ఒక తీర్మానం రూపేణా తెచ్చి క్షుణ్ణంగా చర్చించటం మంచిదేమో అనే విషయాన్ని ముఖ్యమంత్రి ఆలోచించటం మంచిదని నాభావం" అని శాసనసభలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అన్నారు.

విద్యుచ్ఛక్తి నీటిపారుదలశాఖ పద్దులపై శాసనసభలో జరిగిన మూడురోజుల చర్చకు ఆయన సమాధానం చెబుతూ, "జలశాఖ కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి డా. కె. ఎల్. రావు ఆంధ్రులైనందువలన ఈ రాష్ట్రానికి కష్టం వస్తుందేమోనే అభిప్రాయంకూడా నాకు కలుగుతోంది" అని పేర్కొన్నారు.

"ఆంధ్రకు ప్రత్యేకంగా నెత్తిన పెట్టి ఒరగ బోయనప్పటికీ న్యాయంగా యీ రాష్ట్రానికి రావలసింది అయినా యిచ్చేట్లు చూడటం డాక్టర్ రావుగారి బాధ్యత అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆయన ప్రకటించారు.

తృతీయ ప్రణాళికలో విద్యుదుత్పత్తిని గురించిన లక్ష్యాల సాధనలు నిష్ఫలమయ్యాయని అంగీకరిస్తూ అందుకు శ్రీశైలం, సీలేరు మొదలయిన ప్రాజెక్టుల విషయమై ఉత్పన్నమయిన అంతరాష్ట్ర వివాదాలే కారణమని మంత్రి వివరించారు.

తెలంగాణాలోని పోచంపాడు ప్రాజెక్టును చలుక్క ప్రణాళికలో పూర్తిచెయ్యటానికి కృషి చేస్తామనీ, నైవేలీ ప్రాజెక్టునుండి విద్యుచ్ఛక్తి ఆంధ్రప్రదేశ్‌కు అందించేట్లు కూడా తీవ్రప్రయత్నం చేస్తామని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గట్టిగా హామీ యిచ్చారు.

మంత్రి సమాధానం అనంతరం సభవారు ఆయన ప్రవేశపెట్టిన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి, రహదార్లు మొదలయిన వివిధ పద్దులక్రింద మొత్తం రు. 105 కోట్లు మంజూరు చేశారు.

గోదావరిపై శ్రీశైలర్డ్డు వంతెన నిర్మాణానికి కేంద్రాన్ని ఒప్పించడంలో విఫలమైనందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రభృతులు ప్రతిపాదించిన కోత తీర్మానం వీగిపోయింది. కోత తీర్మానానికి అనుకూలంగా 25 వోట్లు, ప్రతికూలంగా 108 వోట్లు వచ్చాయి. మిగతా కోత తీర్మానాల్నీ మూజువాణి వోటుద్వారా నిరాకరించడ్డాయి.

ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షస్థానంలో వున్నారు.

సభలో జరిగిన చర్చలో 26 గురు సభ్యులు పాల్గొన్నారనీ, అయితే చర్చ అంతా చాలా చప్పగా వున్నదనీ అందుకు తమ జవాబు కూడా చప్పగానే వుంటుందనీ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తమ సమాధానంలో పేర్కొన్నారు.

"మామీద ప్రణాళికలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాలు సాధించలేదని, యీ విషయంలో పరిస్థితి చాల అసంతృప్తికరంగా వున్నదని సభ్యులు చాలమంది చేసిన అంగీకరిస్తున్నారు."

"మాంపివద్ద నాలుగు యూనిట్లు, తుంగభద్ర కాలువపై నాలుగు యూనిట్లు నెల్లూరు. దామోదర్ వ్యాలీలో ఒక్కొక్క యూనిట్ నుండి తయారయి మొదటివాటి చొప్పున విద్యుచ్ఛక్తి మనకు అందుతుంది. కాని మాంపివద్దనున్న యూనిట్లలో ఒకటి మరమత్తులోనుంది. ఇంకా కొన్ని లోటు కూడ వున్నాయి. కాలంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశమైన నీరు కావలం రేజరేపి ఉంటే. కాలువ మరమత్తు పెండ్యాలీ మరొక రింకు కాలువను కూడ తవ్వాలి ప్రతిపాదన వున్నది. ఈ విషయంలో ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులు త్వరలో సమావేశమై ఉభయులకు సమ్మతమైన నిర్ణయం తీసుకోవాలి. నిర్మాణమైన మొదటి నుండి నెల్లూరులో 30 మెగావాట్ల కేంద్రంకూడ ప్రారంభమైంది. కొత్తగూడెం, రామగుండం విద్యుచ్ఛక్తి సరఫరా మొదలయిన సంవత్సరంలోపలనుకు మూడో ప్రణాళికలోపుగానే ప్రారంభించగలమని మొదట్లో అనుకొన్నాము. కాని యిప్పుడు కొంత సందేహంలో పడింది. ఏమయినప్పటికి మూడో ప్రణాళిక ముగిసిన నాలుగయిదు వారాలలోపలనే యిక్కడ ఉత్పత్తి ప్రారంభించబడుతుంది. కొత్తగూడెం పథకానికి ప్రపంచ బ్యాంకుతో ఋణ విషయమై ఒప్పందం చేసుకోవటంలో అలస్యమవటమే యీ వింబంధనానికి కారణం. రామగుండం విద్యుచ్ఛక్తి కేంద్ర విస్తరణకు అమెరికా సహాయ కార్యక్రమాల క్రింద ఆర్థిక సహాయం లభిస్తున్నది. ప్రపంచ బ్యాంకు సహాయంతో నిర్మింపబడుతున్న పథకానికి విశ్వవ్యాప్తంగా టెండర్లు పిలిచాము. కాని రామగుండం పథకానికి సంబంధించినంతవరకు ఒక్క అమెరికా నుండే యంత్రాలు దిగుమతి చేసుకోవాలని షరతు వుంది. అమెరికా యంత్రాలు ఖరీదు చాలా జాస్తి. అందువల్ల ఒక సభ్యుడు అన్నట్లు రామగుండంలో నెలకొల్పే 60 మెగావాట్ల యూనిట్‌కు, కొత్తగూడెంలో నెలకొల్పే యూనిట్‌కు ఖర్చులో దాదాపు

(మిగతా 5 వ పేజీలో)

పాక్ చైనా సరిహద్దు ఒప్పందం

2 వేల చదరపుమైళ్ళ భూభాగం పెకింగ్ ప్రభుత్వానికి ధారాదత్తం

కిరాచీ, మార్చి 26 : పాకిస్థాన్ చైనా సరిహద్దు ఒప్పందం అధికారపత్రాలపై నేడు రావల్పిండిలో సంతకాలు చేయడం జరిగింది.

చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జుల్ఫికర్ అలీభుట్టో ఈ ఒప్పందం పత్రంపై తమ ప్రభుత్వాల తరఫున సంతకాలు చేశారు.

పాకిస్థాన్, చైనా సరిహద్దు నిర్ణయంకోసం సంయుక్త సంఘం ఈ నెల 19 వ తేదీన తుది పర్యాయంగా సమావేశమై ఒప్పందం అధికార పత్రాన్ని, సరిహద్దులను చూపే పటాలను ఆమోదించింది.

పాకిస్థాన్, చైనాలకు ఉమ్మడి సరిహద్దు లేదనీ, "ఆజాద్ కాశ్మీర్"గా వారు పేర్కొనే ప్రాంతం అక్రమంగా పాకిస్థాన్ ఆక్రమించిందనీ, అందుచేత ఆ ప్రాంతం నుండి రెండు వేల చదరపు మైళ్ళ మేరను చైనాకు దత్తం చేసే హక్కు వారికి లేదని భారత ప్రభుత్వం తీవ్ర నిరసన తెలిపింది.

భారతీయ వాణిజ్య—పారిశ్రామిక మండలుల సమాఖ్య 29 వ వార్షిక సమావేశాన్ని ప్రధాని శ్రీ శాస్త్రి మార్చి 20 తేదీన ప్రారంభించారు. మొదట్లో అందరూ ఒక నిముషంసేపు శ్రీ నెహ్రూ స్మృత్యర్థం మౌనం పాటించారు. ఈ ఫోటోలో వున్నవారు : కుడి వైపునుంచి- చవాన్, కె. సి. గోయంకా, శాస్త్రి, ఎస్. ఎల్. పోద్దార్ తదితర ప్రతినిధులు

వియత్నామ్‌లో విషవాయు ప్రయోగం మానవత్వానికివిరుద్ధం

లోక్‌సభలో స్వరణ్‌సింగ్ ప్రకటన : అమెరికా ప్రభుత్వానికి తెలుపగలమని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26 :

వియత్నాం పోరాటంలో విషవాయు ప్రయోగం మానవత్వానికి విరుద్ధమైన చర్యగా భారతదేశం భావిస్తున్నదని విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

దక్షిణ వియత్నాంలో విష వాయు ప్రయోగం కొనసాగబోదనేదే మన ఆశాభావమని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

శ్రీ పి. ఆర్. చక్రవర్తి ప్రవేశ పెట్టిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ దక్షిణ వియత్నాం పోరాటంలో విష ప్రయోగానికి వియత్‌కాంగ్ దళాలు, పౌర ప్రజలు గురి అయినారన్న వార్త భారత దేశానికి తీవ్ర వ్యథ కలిగించిందని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఈ విషయంలో భారత దేశ అభిప్రాయాలను అమెరికాకు తెలియజేయ గలమని శ్రీ శాస్త్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి సిద్ధం చేసుకొని ప్రకటించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన అనంతరం ప్రసంగిస్తూ, విషయత్నామ్ యుద్ధంలో విషవాయు ప్రయోగం పట్ల ఎంపురు కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్త పరిచారు.

వియత్నామ్ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని రూపొందించే నిమిత్తం వీలైనంత త్వరలో సమాలోచనలు ప్రారంభించవలసిందిగా ఆ వివాదంలో ప్రత్యక్షి వర్గాలకు నిబంధ రాజ్యాలన్నీ సంయుక్తంగా విజ్ఞప్తి చేయగలవని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

వియత్నామ్ పోరాటంలో తాము జరుపుతూ గించిన రసాయన వాయువు ప్రాణహాని కలిగించేది కాదనీ, అమెరికా అధికార ప్రతినిధి ప్రకటించారు. అయినప్పటికీ కూడా ప్రపంచాభిప్రాయాన్ని పాటించాలనీ, అక్కడ యుద్ధం వ్యాప్తం కకుండా నివారించాలనీ ఆయన అన్నారు.

వియత్నామ్‌లో విషవాయు ప్రయోగం పట్ల నిరసనను అమెరికాకు తెలిపే విషయంలో భారత ప్రభుత్వ సంకోచమంతా వైఖరిని ప్రదర్శిస్తున్నదన్న విమర్శను ఆయన నిరాకరించారు.

ఈ విషయంలో అమెరికాకు భారత ప్రభుత్వం నిరసన తెలిపినదా అని శ్రీ పి. సి. శర్మ ప్రశ్నించారు.

తన ప్రకటన బహిరంగమైనదే గనుక దానిని అమెరికా ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోగలదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

యూనైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అమెరికా తో మరింతగా సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న బ్రిటిష్ ప్రభుత్వ విదేశాంగ శాఖ మంత్రి సైరస్ ఈ విషయంలో తమ

(మిగతా 3 వ పేజీలో)

జిల్లాలలో గురుకుల విద్యాలయాల స్థాపన

ముఖ్యమంత్రి వెల్లడి : నాగార్జునసాగర్ వద్ద ఇంజనీరింగ్ కాలేజీకి కేంద్రం ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26 :

పబ్లిక్ స్కూల్స్ మాదిరిగా జిల్లాలలో గురుకుల విద్యాలయాలను నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. వచ్చే సంవత్సరం నుంచి నాగార్జునసాగర్ వద్ద ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించిందని కూడా ఆయన తెలిపారు.

భాషలను బోధించే ఉపాధ్యాయులుగా పని చేసేందుకు ఎక్కువమందిని ఆకర్షించడానికి ప్రభుత్వం 500 ఉపకార వేతనాలను ఏర్పాటు చేసింది.

ముఖ్యమంత్రి శాసన సభలో విద్యాశాఖ పద్దును ప్రతిపాదిస్తూ, నిర్బంధ ప్రాథమిక విద్య పథకం క్రింద 1965—66 లో సుమారు వేయి మంది ఉపాధ్యాయులను అదనంగా నియమించవలసి ఉంటుందనీ, ప్రాథమిక పాఠశాలలలో చేరే పిల్లల సంఖ్య తృతీయ ప్రణాళిక ఆఖరుకు 7.25 లక్షలు కాగలదనీ చెప్పారు.

కాకినాడ, అనంతపురంలోని రెండు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలోను వచ్చే సంవత్సరం పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సును కేంద్ర ప్రభుత్వ అనుమతికి లోబడి ప్రవేశపెట్టదలచినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమలలో నిపుణులయిన పని వారు కావలసి ఉన్నందున విశాఖపట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో పారిశ్రామికకార్మికుల నిమిత్తం పార్ట్ టైం డిప్లమా కోర్సును ప్రవేశపెట్టాలని కూడా ప్రభుత్వం నిశ్చయించింది.

విద్యాశాఖపద్దుక్రిందరు 31,31,74000 లను ఆమోదించవలసినదిగా ముఖ్యమంత్రి కోరారు. సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

ప్రాథమిక, సెకండరీ, కళాశాల స్థాయిలలో విద్యా కార్యక్రమాలలో అభివృద్ధిని ముఖ్యమంత్రి సమీక్షిస్తూ యిలా అన్నారు :

"ప్రాథమిక పాఠశాలలలో మూడవ ప్రణాళికా కాలంలో 16 లక్షల మంది పిల్లలను అదనంగా చేరుస్తారు. మరో 28 వేల మంది అధ్యాపకులను నియమిస్తారు. అయితే ఇంత వరకు 13300 మందిని మాత్రం నియమించడం జరిగింది. అవసరాలు తీరే నిమిత్తం లభ్య తరగతిని వివిధ ప్రాంతాలలో ప్రారంభించేందుకు వీరిలో 1500

(మిగతా 3 వ పేజీలో)

గోదావరి బరాజ్ నిర్మాణంపై వర్షాకాలంలో కేంద్రం నిర్ణయం

హైదరాబాద్‌లో డా॥ కె.ఎల్.రావు వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26 : గోదావరి నదిమీద బరాజ్‌ను నిర్మించాలా లేక తత్సంబంధమైన మరొక సభ కాన్ని అమలు జరపాలా అన్న సమస్యపై కేంద్ర ప్రభుత్వం వచ్చే వర్షాకాలంలో ఒక నిర్ణయానికి వస్తుంది వర్షాకాలం ముగిసిన వెంటనే పని ప్రారంభించడానికి వీలవల్ల వీలు కలుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డా. కె. ఎల్. రావు ఈ సంగతి నేడు ఇక్కడ సర్దారా ప్రతినిధులకు వెల్లడించారు, ఇవి శేషగిరిరావు అనే పత్రికా విలేకరులు సంఘం నిర్వహించిన 1965 మే మాసాంతంలోగా కేంద్ర ప్రభుత్వానికి అందవచ్చునని తెలియజేశారు.

ప్రముఖ ఇంజినీర్ శ్రీ ఎ. సి. మిత్రా నాయకత్వం క్రింద పని చేస్తున్న ఈ సంఘంలో, పరిశీలక పద్ధతి ఇద్దరు నిపుణులు పాలుపంచుకున్నారు. ఆ నిపుణులు మార్చి 31 వ తేదీన మండపానికి వస్తున్నారనీ, ఇవి శేషగిరి ఆధ్వర్యంలో పర్యటించేందుకు నిపుణుల సంఘం జూలై నెలలో 2 వ తేదీన హైదరాబాదు రావచ్చునని డా. రావు చెప్పారు.

నిపుణులు ఏ నిర్ణయాన్ని సూచించినప్పటికీ, దానిని పూర్తిగా అమలుపరచడానికి నాలుగైదేళ్ళు పట్టగలదని డా. రావు అన్నారు. శ్రమతో ఇవి శేషగిరిరావుగారు ఆ కృషిని ప్రభుత్వం నేరు చేయాలు తీసుకుంటున్నదనీ, ఈ ఏడు రు. 15 లక్షలు ఖర్చుకాగల మరమ్మతులు జరుగుతున్నాయనీ, ఆనకట్ట భద్రత విషయంలో భయపడవలసిన అవసరం లేదనీ ఆయన వివరించారు.

మాంట్‌గోమరీలో ప్రదర్శకురాలి హత్య

న్యూయార్క్, మార్చి 26 : నెల్మా సుండి మాంట్‌గోమరీకి చికాగో పాక్కుల యాత్రలో పాల్గొన్న శ్వేత జాతి మహిళను శ్వేతజాతి దురహంకారులు మాటు నుండి కాల్చి చంపారు.

డెట్రాయిట్ నగరం నుంచి వచ్చిన శ్రీమతి వీమొల్గాగ్ లియుజో ఈ పాక్కుల యాత్ర సంఘం రవాణా కమిటీలో సభ్యురాలుగా పని చేస్తూ మాంట్‌గోమరీ నుండి నెల్మా సెమరుండగా దారిలో శ్వేతజాతి దురహంకారులు ఆమె ప్రాణాలు బలిగొన్నారు.

వియత్నామ్‌లో విషవాయు ప్రయోగం



విజయవాడ కృష్ణా లంకలో 260 గడి పాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. 27 ఇళ్ళు దగ్ధమయినవి. ఇళ్ళల్లో సామాన్లు, బట్టలు మరియు బంగారు నగలు దగ్ధమయ్యాయి. (1) పై చిత్రం—కాలిపోయిన సామాన్లు చెచ్చుకోడానికి మంటలవైపు పరుగిడుతున్నవారిని పోలీసులు నిలిపివేస్తున్న దృశ్యం

చైనాతో వివాదంలో భారత్ కుమార్తిమద్దతు

శ్రీ లంకనూతన ప్రధాని స్పష్టీకరణ

కొలంబో, మార్చి 26 :

చైనాతో సరిహద్దు వివాదంలో భారత దేశానికి పూర్తి మద్దతే తమ విధానంగా కొనసాగుతుందని శ్రీలంక నూతన ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే నేడు ప్రకటించారు.

1962 అక్టోబరులో భారతదేశంపై చైనా భారీఎత్తున దురాక్రమణ జరిపిన సందర్భములో శ్రీ డడ్లీ సేనానాయకే నాయకత్వాన ఉన్న యునైటెడ్ నేషనల్ పార్టీ భారతదేశంపట్ల సానుభూతి తెలుపుతూ సమర్థిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీ సేనానాయకే స్వయంగా ప్రధాని నెహ్రూకు సానుభూతి సందేశం పంపారు.

మంత్రివర్గ నిర్మాణంపై తన సహచరులతో సమాలోచనలు నిర్విరామంగా జరుపుతూ మధ్యలో వ్యవధి కల్పించుకుని పి. టి. ఐ. విలేఖరితో జరిపిన గోష్ఠిలో శ్రీ సేనానాయకే పై విధంగా అన్నారు.

కొలంబో మహాసభ ప్రతిపాదనలు ప్రతి పదికైనా సరిహద్దు వివాద పరిష్కారయత్నాలను కొనసాగించడానికి తమ ప్రభుత్వం కృషిచేయగలదని ఆయన అన్నారు.

వివాదస్పదంగా పరిణమించిన శ్రీలంక—చైనా వోకా ఒప్పందం గురించి ప్రశ్నించగా, దానిలో మార్పులు కేవైనా అవకాశం ఉన్నదేమోపరిశీలించగలమని శ్రీ సేనానాయకే అన్నారు.

ఈ ఒప్పందం ప్రసారకర్తలైనవీ, వారలు, చైనాల మధ్య సాయుధ సంఘర్షణ వెలిగే పక్షంలో, శీతల స్థితిలో ఉంటూ సరిహద్దు ఒప్పందం అంగీకరించి పరిణామాలకు దారితీయవచ్చునని, ఇటీవల పత్రికలలో యునైటెడ్ నేషనల్ పార్టీ నుండి ప్రతిపక్షాలన్నీ సరికూడా ప్రభుత్వాన్ని నిలదీసి నిలదీయాలి.

కృష్ణలంకలో 27 ఇళ్లు దగ్ధం

50 కుటుంబాలకు నిరాశ్రయం

విజయవాడ, మార్చి 26: ఈసాయంకాలం కృష్ణలంకలో 27 ఇండ్లు కాలిపోయి 50 కుటుంబాలకు నష్టం వాటిల్లింది. మొత్తం 15 లేక 20 వేల రూపాయలు ఆస్తినష్టం సంభవించి ఉంటుందని అంచనా వేశారు. ఇందులో సుమారు 1500 రూపాయలు డాబా నగదు ఉంటుందట.

సాయంకాలం సుమారు 4 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. గాలి విపరీతంగా వ్యాపించిన సమయంలో అగ్ని జ్వాలలు ఆకాశాన్ని అంటినట్టనిపించింది. తగులబడిన తాటాకు ముక్కలు గాలికి దాదాపు మైలు మైలున్నర దాకా కొట్టుకు వచ్చాయి. ప్రచండ వేగంతో సాగిన ఆ గాలికి కృష్ణలంక అంతా తగలబడిపోయిందా అన్నంత భయం వేసింది. అయితే దాని ధర్మాన కొద్ది సేపటికి గాలి తగ్గటం దానికి లోపు ఫైర్ సర్వీసు సిబ్బంది సకాలంలో చేసిన ప్రయత్నమైన పని అగ్నిని అదుపులో పెట్టి కట్టుబడు కృష్ణలంక నాయుడుపేటలోని హరిజనవాడ అనే చిన్నలో కొంత భాగానికే పరిమితం చేసింది.

మంటలు రెండో సమయించిన ఫైరు సర్వీసు సిబ్బంది తమ నాయకుడు శర వేగంతో జరిపించడంలో ఆ నివాసానికి ప్రమాదం జరగకుండా తప్పించగలిగారు. కాని ఫైరులు తగలడం వల్ల మంటి

(మిగతా 3 వ పేజీలో)

కాశీ, బదరీనాథ్, కేదారనాథ్ కాశ్మీర్, పంచద్వారకలు మొ॥
72 రోజులు. యాత్ర 80 మేత్రములు
తే 6-5-65 దీని తరువాత మంచి ప్రారంభమై నెల్లూరు, విజయవాడ మార్గమున వెళుతుంది. మంచి వసతులతో జనతా యూనిట్ (రైలు) స్పెషల్ క్యాటెగిరిలో ఏర్పాటు చేయబడినవి. మంచి రుచికర భోజన ఫలహార వసతులు గలవు. యాత్ర చేయువారు, సీటు 1-కి రు. 50/- అడ్వాన్సులు పంపి రిజర్వు చేసుకోవలెను. అనేక సంవత్సరములుగా, గొప్ప అనుభవముతో నిర్వహించిన తరతరాల ప్రకారము సుఖప్రదముగా యాత్రలు సాగించుచున్న శ్రీ వివేకానంద యాత్రా స్పెషల్ సర్వీస్‌లో పాల్గొనండి.
పూర్తి వివరములకు :
శ్రీ వివేకానంద యాత్రా స్పెషల్ సర్వీస్,
211, తిలక్‌రోడ్, H O. తిరువళ్ళూరు జిల్లా.

కామెల్ ఇంకు

మాడుగుల పంచాయతి

బెందరు నోటీసు

విశాఖపట్నం జిల్లా, మాడుగుల పంచాయతీలోని ఈ క్రింది పనులు ది. 6-4-65 తేదీ సాయంత్రము గం. 4-00 ల వరకు సీలు వేసిన బెందర్లు కార్యనిర్వాహకాధికారి గారి వారి అనుమతి పొందిన వారికిగాని సీలు కొనబడి అదే దినము గం. 4-30 లకు హాజరయిన బెందరుదారుల ఎదుట తెరవబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

1. పుల్లా కృష్ణమూర్తి ఇంటివద్దనుండి జగన్నాథపాడి వరకు పక్కా డ్రయిను కట్టుట ...
   ఎస్టిమేటు మొత్తం రు. 3,300/
   డిపాజిట్టు రు. 165/-
2. దంగేటి చిన నన్నాయ్యగారి ఇంటి వద్ద నుండి జగ్గన్నపాడి వరకు పక్కా డ్రయిను కట్టుట
   ఎస్టిమేటు మొత్తం రు. 3,400/-
   డిపాజిట్టు ... రు. 170/-

(సం. వి. రామచంద్రరావు,
22-3-65. కార్యనిర్వాహకాధికారి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ (ప్రాజెక్ట్స్ వింగ్) డిపార్టుమెంటు

బెందరు నోటీసు నెం. 1P/8/1965

శ్రీశైలమునందు "సిమెంట్ సిలోస్" నన్నయి చేయుటకు మరియు ఎరక్షన్ చేయుటకు అవసరమైన పూర్తి వివరములనుదూష్లీ కేటులో జతపరుస్తూ, యీ క్రింద సంతకము దారునిచే, సీలువేసిన బెందర్లు దాఖలు చేయ గోరబడుచున్నవి.

బెందరుఅన్నియు 1—5—1965 తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు అందుకొనబడి, అదేదినము మధ్యాహ్నం 3 గంటలకు అప్పట్లో హాజరుకాగోరు బెందర్లు లేక వారి ప్రతినిధులయెదుట తెరువబడును. బెందరు ఫారములు సెట్టు విలువ సేల్సుటాక్సులో సహా చేరి రు. 5—10. బెందరు ఫారములు, షరతులు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు, డ్రాయింగులు, బయానా సొమ్ము వివరములు కావలసినవారు బెందరు ఫారము పెట్టు ఖరీదు చెల్లించి, పని దినములలో 1—4—65 తేదీనుండి 24—4—65తేదీ లోగాయే పని దినములలోనైన పొందవచ్చును. బెందరు డాకుమెంట్లు విలువ తిరుగుజమరాదు దానిని బ్యాంకుడ్రాఫ్టురూపములో ఆంధ్రప్రదేశ్, కర్నూలుజిల్లా మార్కాపురమునందలి స్టేట్ బ్యాంకుఆఫ్ ఇండియా బ్రాంచీపేరుబ్యాంకి డ్రాఫ్ట్ రూపములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్సుషాపుఅండ్ స్టోర్సు డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు, శ్రీశైలం, కర్నూలుజిల్లా ఆంధ్రప్రదేశ్‌వారి పేరు మీద చెల్లింపవలెను లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలు లేక సబ్ ట్రెజరీలయందు "PW Remittances-III.OtherRemittances" అనే శీర్షికల క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర జమకట్టి, పొందిన బ్యాంక్ డ్రాఫ్ట్ లేక చలానా, దరఖాస్తులకు జతపరిచి పంపవలెను. బెందరుడాకుమెంట్లకై పంపు దరఖాస్తులు కన్నిటికి, రు. 5—10 లకు చలానా లేక బ్యాంకుడ్రాఫ్టు జతపరిచి సూపరింటెండింగ్ ఇంజనీరు మెకానికల్, సర్కిల్ శ్రీశైలం ప్రాజెక్టు, రెడ్‌హిల్స్, హైదరాబాదు—4 వారికి పంపవలెను.

తేదీ 24—4—65 తరువాత బెందరు డాకుమెంట్లు విక్రయింపబడవు దరఖాస్తులు అందుకొనబడవు. బెందరుఖరీదు తిరిగివ్వబడదు. అర్థర్లు, మనియార్డర్లు ఏ స్థితిలో కూడా అంగీకరింపబడవు. (సి. సంజీవరావు)

రెడ్‌హిల్స్, ఇంజనీరింగ్ రివర్సిలాట్స్ ప్రక్కన హైదరాబాద్—4. (ఫోన్ : 34094)

సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి మెకానికల్ సర్కిల్, శ్రీశైలము ప్రాజెక్టు.

అస్మదీయము

తాడేపల్లిగూడెం యందలి రైల్వేస్టేషన్ రోడ్డులో శ్రీ తేతలి సీతారామస్వామి గారి, "లక్ష్మీభవనము" అమ్మబడును.

డాక్టర్ తేతలి సత్యనారాయణమూర్తి, లాయరు, తాడేపల్లిగూడెం.

ఏలూరు మునిసిపాలిటీ

ప్రకటన

కొళాయిలు (Tap) ఇన్‌స్పెక్టరు ఉద్యోగమునకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. వీరం స్కేలు రు. 70—2—100. అభ్యర్థులు G.O.MS.No. 729, P.H./15—3—1944 నందు నిర్దేశించిన విద్యార్హతలున్ను, అటుపైన చేసిన సమానం సమానమైన అర్హతలున్ను పొంది యుండవలెను. దరఖాస్తులు యీ క్రింది సంవత్సరము దారునకు లేక వారి ప్రతినిధికి 31—3—65 తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. దరఖాస్తు ఫారములు కావలసినవారు మునిసిపల్ ఆఫీసునుండి రు. 1/— పంపిన మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును.

(సం) ప్రేమ్‌చంద్,
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు,
20—3—65. | ఏలూరు (వ. గో. జిల్లా)

శావలెను

ఆంధ్రా ఎపాంజ్లికల్ లూథరిన్ చర్చ్

హయ్యర్ సెకండరీ స్కూల్స్, హైస్కూల్స్, మరియు ట్రైనింగ్ స్కూల్స్

గుంటూరు, నెల్లూరు, యూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని పైపాటశాలలో పని చేయుటకై పూర్తి అర్హతలుగల ఉపాధ్యాయులనుండి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఇంగ్లీషు, మాథెమాటిక్స్, సైన్సు, సోషియల్ స్టడీస్, తెలుగులలో ఎం.ఎ.బి.యిడి., లేక ఎం. ఎస్‌సి., బి.యిడి.
2. ఇంగ్లీషు, మాథెమాటిక్స్, సైన్సు, సోషియల్ స్టడీస్ మరియు తెలుగులలో బి.ఎ.బి.యిడి. లేక బి.ఎస్‌సి.బి.యిడి.,
3. తెలుగు పండితులు గ్రేడు I & II
4. హిందీ పండితులు గ్రేడు I & II
5. డ్రాయింగు, మ్యూయింగ్, మ్యూజిక్, క్రాఫు టీచర్లు, టి.టి.సి. తోపాటు.
6. హయ్యర్ గ్రేడు లేక డిప్లమో కలిగియున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు.
7. బి. కామ్., బి.యిడి., లేక షార్ట్‌హాండ్, టైపురైటింగ్‌లో టి. టి. ఎస్. తో సెక్రటేరియల్ లేక కమర్షియల్ టీచర్లు.
8. హోమ్ సైన్సు డిప్లమోతో డొమెస్టిక్ సైన్సు టీచర్లు.

దరఖాస్తులు కావీలను అయా జిల్లా విద్యాశాఖాధికారులకు లేక యిన్‌స్పెక్టర్స్ ఆఫ్ స్కూల్స్‌వారికి దాఖలు చేయవలయును.

నిర్ణీత దరఖాస్తు ఫారములు రు. 1/- సు మనియార్డరుద్వారా లేక స్వయముగా చెల్లించి క్రింది చిరునామాగలవారినుండి పొందవచ్చును.

చేర్‌మన్,
ఎఇ ఎల్‌సి. కమిటీఅన్ సెకండరీ ఎడ్యుకేషన్
పోస్టు బాక్సు నెం.231, అస్సెంబ్లీ భవనము,
గుంటూరు – 2.

SCAL

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ క్రిట్‌హౌస్, 4వ అంతస్తు, దిన్‌షా వాచా రోడ్, బాంబే-1

మద్రాసు—నాగపట్నం / స్థాయిల్

ts.s 'సేట్ ఆఫ్ మద్రాస్'

పై నౌక తేది 27-3-1965న మద్రాసుపండియు, తేది 28-2-1965న నాగపట్నంనుండియు ప్రయాణమై పోవును. మద్రాసులో నౌకయెక్కు ఏర్పాట్లు ఉ. 11 గంటలకు నార్త్ పేయరుందు ప్రారంభమగును. నౌక సా. 4 గంటలకు రేవు వదలును.

ఆ దినం మ.2 గం.లకు తర్వాత వైద్యపరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలోఎక్కు లాంఛనములగు అవస్యంగా వచ్చినవారుగుదురు. కాన ఈ ప్రయాణమునకు నమోదుచేయబడరు.

ఏజంటు :

కె. వి. షేక్ మహమ్మద్ కాదర్ & కో
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్: 22761 తంతి "SHIPINDIA"

—:o:—

పండకశాల, నాగపట్నము.
ఫోన్. 72 తంతి 'SHIPINDIA'

కాంగ్రెస్ ఎగ్జిబిషన్ - 1965

సుభాష్ నగర్ :: బెంగుళూరు

నేడే 26-3-65 ప్రారంభం

ప్రారంభకులు : శ్రీ తే. బ్రహ్మానంద రెడ్డి
(ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి)

అధ్యక్షులు : శ్రీ ఎస్ నిజలింగప్ప
(కర్నాటక ముఖ్యమంత్రి)

సంగీతం : శ్రీమతి వాపా చూడామణి

ప్రతి రకమైన అపూర్వ అనాకర్షణీయ ప్రదర్శనము
ప్రముఖ కళాకారులచే నృత్యరూపకము విశేష కార్యక్రమములుగలవు

ప్రవేశ రుసుము 25 పైసలు

సమీపములోని అన్ని ప్రాంతాలకు డి బస్సు వసతులు గలవు

KATAKA

అణు విద్యుత్ కేంద్రం స్థలం వ్యవహారం

ఎన్నికల సంఘం సిఫార్సులలో సోమశిలకు స్థానం: శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 26 :

అణు విద్యుచ్ఛక్తి కేంద్రం ఏర్పాటుకు స్థలం ఎన్నిక చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన సంఘం నాలుగు స్థలాలను సిఫార్సు చేసిందనీ, నెల్లూరు జిల్లాలోని సోమశిల వాటిలో ఒకటనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెల్పారు

స్థలం నిర్ణయ సంఘం మద్రాసు రాష్ట్రంలోని కల్‌పక్కంకు ప్రథమ స్థానం ఇచ్చింది. అది సిఫార్సు చేసిన మిగతా రెండు స్థలాలు : మైసూరు రాష్ట్రంలోని సంగం, మహారాష్ట్రంలోని బిల్లిగుండు.

ఆ సంఘం సిఫార్సులను అణుశక్తి సంఘం ఆమోదించిందనీ, వాటిని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నిరంతరం విజ్ఞప్తులు పంపుతూనే ఉన్నదనీ, ప్రాజెక్టు ఏర్పాటుకు "తొందరం" చూపించిందనీ అయన పేర్కొన్నారు. అణు విద్యుచ్ఛక్తి సంఘంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం లేకపోయినా, ఆ సంఘంలో చాలా మంది అంధ్రులు "బాగా పనిచేస్తున్నారు"ని తెల్పారు.

స్థలం ఎన్నికకు, ముడిపదార్థాలు లభ్యమయ్యే అవకాశానికి ఏవిధమైన సంబంధం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల కేటాయింపు విషయంలో కేంద్రం ఇదివరకే రాష్ట్రానికి అన్యాయం చేసిందనీ, అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని ఈ రాష్ట్రంలో నెలకొల్పాలనిముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని పత్రికి చెయ్యాలని ప్రతిపక్ష సభ్యుడొకరు అన్నారు.

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్టు

ఆటో ఎక్స్‌చేంజి లసిస్టెంట్ల ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము : రు. 150—5—160—8—240—ఇది—8—280—10—300. రిక్రూట్‌మెంటునకు హైదరాబాద్‌లో పోటీపరీక్ష 1965 జూలైలో నడుపబడును. సరియైన తేదీలు తరువాత తెలియజేయబడును. డిపార్టుమెంటుకు చెందిన కేటాయింపులతో చేరి మొత్తం ఖాళీల సంఖ్య 12. (ఇందు ఒక ఖాళీ షెడ్యూల్డు కులములకు, ఒకటి షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు కేటాయించబడినది)

వయస్సు : 24—4—65 తేదీనాటికి 18 యేండ్లకు తక్కువగాను, 24 యేండ్లకు యెక్కువగాను వుండరాదు. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు హద్దు వయోపరిమితి అయిదు ఏండ్లవరకు పొడిగింపబడును.

విద్యార్హతలు : అభ్యర్థులు ఇంటర్మీడియేట్ లేక దానికి సమానమైన పరీక్ష యే ఇండియన్ యూనివర్శిటీ నుండిగాని ఫిజిక్సు లేక లెఖలు ఒక సబ్జక్టుగా చదివి పరీక్ష అయి యుండవలెను. లేదా ఇంజనీరింగులో డిప్లమా పొందియుండవలెను.

దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీ 24—4—65. వివరములు, దరఖాస్తు ఫారములు డిస్ట్రిక్టు మేనేజర్, టెలిఫోన్స్, హైదరాబాదు—33 వారినుండి 0—50 పైసలు చెల్లించి పోస్టాఫీసునుండి పొందిన రశీదును దాఖలుపర్చి పొందవచ్చును.

DA-6(728)|64

శ్రీ సీతారామస్వామి దేవస్థానము - బెందరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరము తాలూకా, రాకుంపాడు గ్రామములో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానములో యీ దిగువ తెలిపిన పనికి సీలు వేసిన బెందర్లు ది. 13—4—65 తేదీ ఉదయము 10గంటలకుగాని, ఆలోగాగాని, పోస్టు ద్వారాగాని, స్వయముగాగాని, సదరు పై శ్రీ స్వామివారి దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి అంద చేయవలెను. అవి ది. 13—4—65 వ తేదీ సాయంకాలము 5 గంటలకు—శ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్టణము—హిందూమత, దేవాదాయ, ధర్మాదాయ అసిస్టెంటు కమిషనరు వారిచే, వారి ఆఫీసులో హాజరు అయిన కంట్రాక్టర్ల ఎదుట తెరువబడును. వివరములను తెలుసుకొనగోరు వారు సదరు పై శ్రీ స్వామివారి దేవస్థానము ఆఫీసులో పనిచేయు కాలములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచ్చు తెలుసుకొనవలయును.

1. శ్రీ స్వామివారి దేవస్థానము ప్రహరీ గోడలు కట్టుబడి, ప్రహరీ లోపల పట్టిచే పూడ్చుట, ప్రహరీ గోడలమీద R. C. C. Jelly సిమ్మెంటు పోత కర్రలతో పనిని ఎస్టిమేటు ప్రకారము పనిని పూర్తిచేయుట.
   ఎస్టిమేటు : రు. 11,619—00.
   బెందరుతో కట్టవలసిన డిపాజిటు సొమ్ము : రు. 290—00.

కానుమోలు. } సి.హెచ్. సత్యనారాయణ,
26-3-65. } ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

అణు విద్యుత్ కేంద్రం స్థలం వ్యవహారం

ఎన్నికల సంఘం సిఫార్సులలో సోమశిలకు స్థానం: శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 26 :

అణు విద్యుచ్ఛక్తి కేంద్రం ఏర్పాటుకు స్థలం ఎన్నిక చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన సంఘం నాలుగు స్థలాలను సిఫార్సు చేసిందనీ, నెల్లూరు జిల్లాలోని సోమశిల వాటిలో ఒకటనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెల్పారు

స్థలం నిర్ణయ సంఘం మద్రాసు రాష్ట్రంలోని కల్‌పక్కంకు ప్రథమ స్థానం ఇచ్చింది. అది సిఫార్సు చేసిన మిగతా రెండు స్థలాలు : మైసూరు రాష్ట్రంలోని సంగం, మహారాష్ట్రంలోని బిల్లిగుండు.

ఆ సంఘం సిఫార్సులను అణుశక్తి సంఘం ఆమోదించిందనీ, వాటిని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఆమోదించలేదనీ ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నిరంతరం విజ్ఞప్తులు పంపుతూనే ఉన్నదనీ, ప్రాజెక్టు ఏర్పాటుకు "తొందరం" చూపించిందనీ అయన పేర్కొన్నారు. అణు విద్యుచ్ఛక్తి సంఘంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం లేకపోయినా, ఆ సంఘంలో చాలా మంది అంధ్రులు "బాగా పనిచేస్తున్నారు"ని తెల్పారు.

స్థలం ఎన్నికకు, ముడిపదార్థాలు లభ్యమయ్యే అవకాశానికి ఏవిధమైన సంబంధం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల కేటాయింపు విషయంలో కేంద్రం ఇదివరకే రాష్ట్రానికి అన్యాయం చేసిందనీ, అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని ఈ రాష్ట్రంలో నెలకొల్పాలనిముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని పత్రికి చెయ్యాలని ప్రతిపక్ష సభ్యుడొకరు అన్నారు.

బియ్యం వర్తకుల అరెస్టు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24: బియ్యం బ్లాక్‌మార్కెట్ ధరకు విక్రయిస్తున్నారనే అభియోగంపై పురానా పూల్‌కు చెందిన ఆర్. నరసింహ, మదార్ అలీ అనే ఇద్దరు వ్యక్తులను ప్రత్యేక గూఢచారి విభాగంవారు ఈ వేళ అరెస్టు చేశారు.

ఈ వర్తకులు క్వింటాల్ రు 79 చొప్పున అమ్మవలసిన సన్న బియ్యాన్ని రు. 90 చొప్పున అమ్మినట్లు తెలిసింది.

వీరిద్దరిని నిత్యావసర సరకుల చట్టంలోని 7 వ సెక్షన్ క్రింద అరెస్టు చేయటం జరిగింది.

గెరిలా యుద్ధపద్ధతిపై ప్రచార సాహిత్యం

అతివాద కమ్యూనిస్టులు పంచినట్లు నందా చెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 26: అతివాద కమ్యూనిస్టు పార్టీ చైనాకు అనుకూలంగా సాగిస్తున్న చర్యలపై రాజ్యసభలో హోంమంత్రి శ్రీ నందా నిన్న వివరించారు.

రహస్య కార్యకలాపాలను కొనసాగించడానికి వీలుగా అతివాద కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థలో కొన్ని మార్పులను తీసుకొని వచ్చారని, గెరిల్లా పద్ధతి పోరాటానికి సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టారని, విప్లవాల సంపాదనలు, వస్తు సహాయం వారికి అందుతున్నదని అయన పేర్కొన్నారు.

అతివాద కమ్యూనిస్టుల చైనాపై ఎలాంటి సంశయానికి అస్కారం లేదని భావించిన పిమ్మటనే, కేరళ ఎన్నికలు ఏమవుతాయన్నదీ ఆలోచించకుండా ప్రభుత్వం వారిని నిర్బంధించడం జరిగినదని అయన అన్నారు.

ఈ దశలో శ్రీ భూపేష్‌గుప్తా లేచి శ్రీ నందా ప్రకటన ప్రతిని, కాంగ్రెస్ సభ్యులు సిగ్గు, సిగ్గని కేకలు వేస్తుండగా చించివేశారు.

ఇది సభా గౌరవానికి భంగకరమని సభ ఉపాధ్యక్షులు వ్యాఖ్యానించారు.

శ్రీ నందా ఇంకా ఇలా అన్నారు :

"అతివాద కమ్యూనిస్టులు, మన దేశానికి శత్రువులు అయిన చైనాకు అనుకూలమైన వైఖరిని అవలంబించడం ద్వారా దేశ శ్రేయస్సుకు భంగకరంగా వ్యవహరించారు. అసమ్మతమైన విధిని ప్రభుత్వం నిర్వహించవలసి

(మిగతా 4 వ పేజీలో)

లోక్‌సభలో గలభా

ప్రతిపక్షంవారిపై చర్యకు కాంగ్రెస్ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 25: కేరళలో రాష్ట్రపతి పాలనను తిరిగి అమలు చేసిన ఫలితంగా ఉత్పన్నమయిన పరిస్థితులను చర్చించాలని, లోకసభలో ప్రతిపక్ష సభ్యులు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని యత్నించారు. కాని అందుకు సభాపతిఅంగీకరించకపోవడంపై సభలో వాగ్వివాదం జరిగింది.

ప్రతిపక్ష సభ్యులు సభా కార్యకలాపాలకు అవరోధం కల్పిస్తున్నారని, వారిపై క్రమశిక్షణ చర్య గైకొనాలనీ శ్రీయుతులు రఘునాథ్‌సింగ్, వి. సి. శుక్లా మొదలుగాగల కాంగ్రెస్ సభ్యులు సభాపతిని కోరారు.

వియత్నామ్ పోరాటంలో విషవాయువు ప్రయోగం గురించి చర్చించాలని కొందరు సభ్యులనుండి అందిన అభ్యర్థన ప్రధానికి తెలిపినట్టుగా సభాపతి అన్నారు. తాను సభాపతిని ఆయన కార్యాలయంలో కలుసుకొన్నప్పుడు ఆ విషయం తెలుపలేదని శ్రీమతి రేణుచక్రవర్తి అన్నారు.

ఆ విషయంపై ప్రధాని ప్రసంగించాలని పలువురు కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు కోరడం, ప్రధాని చర్చలో జోక్యం చేసుకోవడం జరిగిన పిమ్మట, సభా కార్యక్రమ నిర్వహణలో సహకరించవలసిందిగా సభ్యులకు సభాపతి విజ్ఞప్తి చేశారు.

సభలో తిరిగి ప్రశాంతి ఏర్పడేలోగా, కేరళలో రాజ్యాన్యాయాన్ని హత్య చేశారని ఆ విషయంపై చర్చకు అవకాశం కల్పించాలని యస్. యస్. పి. సభ్యుడు మణిరావ్ బిగ్గరగా అరచారు.

ఈ విషయంలో ప్రజలకు ఆవేశం కలిగిందనీ, కేరళలో ఉద్రిక్తత నెలకొన్నదనీ, అందుచేత సత్వరమే చర్చించాలని ప్రొఫెసర్ పి రేడ్ ముఖర్జీ అన్నారు.

సభాపతి తమ పలుకుబడిని ఉపయోగించి, ఈ విషయంపై చర్చకు సమ్మతిస్తున్నట్టు ప్రభుత్వంచేత హామీ ఇప్పించాలని అయన కోరారు.

శ్రీ నందా నిన్నటి రోజునే ఈ విషయంపై ప్రకటన చేశారని, ఆ ప్రకటనలోనే కొన్ని ప్రశ్నలడగడం, ఉత్పన్నంలోనే చర్చ జరిపేయడం జరిగిందనీ. దాని దృష్ట్యా లేని పక్షంలో తాము పార్లమెంటు ద్వారా చర్చకు సిద్ధంగా వుండడం సభ నిబంధనలకు లోబడుతూనే అని సభాపతి ప్రస్తావించారు.

శ్రీ సుధ కిషోరు :— ఎవరెవరిని అరెస్టు గురించి నన్ను జరిగినది.

తన నిర్ణయాలు సభ్యులకు సంతృప్తి కలిగించని పక్షంలో ఈ అంశాన్నుంచి ప్రతిరోజూ సభలో చదివేటి సమయం కేటాయించి చర్చించవలసి వుంటుందనీ సభాపతి అన్నారు. సభాపతిని సమర్థిస్తున్నట్టు పలువురు కాంగ్రెస్ సభ్యులు చేతి సైగలు చేశారు.

శ్రీ బాగ్రి :— సభ ఎలా కోరితే మీరు చేయవలసి వుంటుంది.

శ్రీ బ్రజ్ భూషణ్ :— ఆధ్యక్షతలు తెలుపుతూ, సభాపతికి నిర్ణయాధికారాలున్నాయనీ, సభ్యులు ఆయన నిర్ణయాలను పాటించాలని శ్రీ రఘునాథ్ సింగ్ అన్నారు.

సభాపతి :— ఏదో ఒక ప్రత్యేక తరహాలో నేనా విషయాన్ని ఆధికారాన్ని వినియోగించాలని ప్రతి ఒక్కరు కోరుతారు. అట్టి ప్రధాన విషయంపై చర్చించేందుకు తగిన పద్ధతిని రూపొందించాలని సి. యస్. పి. నాయకుడు శ్రీద్వివేదీ అన్నారు. తక్షణమే ఈ విషయంపై చర్చించేందుకు సభాపతి ఏదో ఏర్పాటు చేయాలనీ, ఆలస్యమైతే ప్రయోజనంలేదనీ అయన అన్నారు. శ్రీ యు. జి. రంగా శ్రీ ద్వివేది సూచనను సమర్థించారు.

ప్రజాస్వామ్యంలో హింసాకాండకు అస్కారం కల్పించడానికి ప్రధాని యత్నిస్తున్నారా అని శ్రీ లోహియా ప్రశ్నించారు. దానిలో ఉభయ వర్గాల సభ్యులు ఒకరి నొకరు ఉరుకుతూ వడంతో సభలో గందరగోళం జరిగింది.

హింసాకాండ చెలరేగేటప్పుడు ఉంచే చర్చకు అనుమతించవచ్చునంటే భావిస్తున్నానని సభాపతి అన్నారు.

"కాంగ్రెస్‌వారు దొంగలు" అని ప్రతిపక్ష సభ్యుడెవరో అన్నారని శ్రీ రఘునాథ్ సింగ్ అన్నారు. ఆ మాటలను ఉపసంహరించుకోవాలని శ్రీ శ్యామ్‌లాల్‌సరాఫ్ అన్నారు.

తనకు రెండే మార్గాలున్నాయనీ, తన అనుమతి లేకుండా మాట్లాడు మాటలను రికార్డులో కెక్కకుండా చేయడమో లేక, అట్టి వారిని పట్టించుకోకపోవడమో చేయవలసి ఉంటుందని సభాపతి అన్నారు.

సభాపతిని ధిక్కరించేవారిపై కఠిన చర్యలు గైకొనాలని శ్రీ వి. సి. శుక్లా సూచించారు.

అంతటసభనుండి కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నిష్క్రమణ జరిపారు.

రాజధాని వార్తలు

పాల దిగుబడి పోటీలో ఆంధ్రునికి బహుమతి

1963-64 సం. పోటీ ఫలితాలు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25: 1963—64 సం. లో అఖిల భారతస్థాయిలో జరిగిన పాల దిగుబడి పోటీలో ప్రథమ బహుమతి సంపాదించిన వారిలో పశ్చిమ బెంగాల్‌లోని గుజ్జ నిర్మలారు చెందిన శ్రీ పిల్లభుని రంగయ్య కూడా ఉన్నారు. వీరికుటుంబానికి చెందిన ఒకానొక ఆవు అత్యధికంగా 18.747 టిన్నుల పాలు ఇచ్చింది. అయినకు 2000 రూపాయలు బహుమతి లభించింది.

హిస్సార్‌కు చెందిన శ్రీ సజ్జరు పారిసింగ్‌కు 2 బహుమతులు లభించినవి. ఈయనకు చెందిన రెండు రకాల జంతువులు హరియానా 28.576టిన్నుల పాలు, సహివాల్ 25.705 టిన్నుల పాలు ఇచ్చినవి. ఈయనకు 5000, 2000 రూపాయలు బహుమతి లభించినవి.

మంత్రులు, ప్రముఖుల పర్యటన కార్యక్రమాలు

హైదరాబాదు, మార్చి 24 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 4 వ తేదీన గజ్వేల్‌కు బయలుదేరి వెడతారు. అక్కడ సంచాయతీ సమితి భవనానికి శంకుస్థాపన చేసి, ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

* * *

సంచాయతీ రాజ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఈ 27 వ తేదీన చిరియాల్‌కు బయలుదేరి వెడతారు. బచ్చన్నపేటలో సుంచిసీటి సరఫరా పథకానికి శంకుస్థాపన జరుపుతారు. అనంతరం పాలకుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఆతరాత్రే హైదరాబాదుకు తిరిగి వస్తారు.

* * *

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఈ 27 వ తేదీన కల్వాలకు బయలుదేరి వెడతారు. అక్కడ నుంచి ఆమె శ్రీశైలం వెడతారు. 28 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

నిజామాబాద్ జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21: నిజామాబాద్ జిల్లాలో 1964—65 సంవత్సరంలో 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం చేయాలని లక్ష్యం నెమ్మదిగా 10 గ్రామాలకు విద్యుచ్ఛక్తి అందించింది. మిగిలిన గ్రామాలకు ఈ ఆర్థిక సంవత్సరాంతంలోగా విద్యుచ్ఛక్తి అందిస్తుంది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షులు శ్రీ డి. జె. నరసింగరావు ఇటీవల నిజామాబాద్ పంచాయతీ సమితి సమావేశంలో మాట్లాడుతూ ఈ సంగతి వెల్లడించారు.

జిల్లాలోని పంపు సెట్లు అన్నిటికీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా శ్రీ నరసింగరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (విద్యుచ్ఛక్తి) ను ఆదేశించారు. వ్యవసాయోత్పత్తి దెబ్బతినకుండా ఉండేందుకు ఈ విధంగా ఆదేశించారు.

శ్రీ నరసింగరావు నిజామాబాద్‌లో సహకార చక్కెర ఫ్యాక్టరీని కూడా తనిఖీ చేశారు.

సభలు - సమావేశాలు

విజయవాడ శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయంవారు మార్చిలో ప్రారంభంగా 28 వ తేదీ రాత్రి 7 గంటలకు గవర్నరు పేటలోని శ్రీ కాశీ విశ్వేశ్వరాలయము (అద్దేపల్లి వారి శివాలయం)లో శ్రీ అక్కి పెద్ది భీమన్న భాగవతార్‌చే 'పాండవోద్యోగం' కథ కాలక్షేపం ఏర్పాటు చేశారు.

* * *

శ్రీకాకుళం, మార్చి 26—పూర్వాశ్రమంలో కుప్పా కోదండరామ శాస్త్రి అనంతరం, అంబుజశ్రీ విశ్వ నందేంద్ర సరస్వతీస్వామి వారు క్రోధినామ సంవత్సరం చైత్ర శుద్ధ లో సిద్ధిపొందినట్లు నిర్ధారణ అయింది గాన విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ ఏకాదశి, (11—4—65) నుంచి నారాయణబలి, మున్నగు కార్యక్రమములు శ్రీ బ్రహ్మానందేంద్ర స్వామివారి ఆధ్వర్యాన శ్రీకాకుళంలో జరుగుతాయని తెలుస్తోంది.

చల్లని చల్లనిగాలికొరకు
రాలీఫాన్



SHBI-RFN-80 TEL

ప్రతి రాలీఫాన్‌కు 2 సంవత్సరముల గ్యారంటీ ఇవ్వబడుతుంది. ఎందుచేతనంటే, ఇది కార్యక్షమత దృష్టిలో

రాష్ట్రపతి పాలన కొనసాగింపు

ప్రజాస్వామ్య విరుద్ధం

హరేకృష్ణ మెహతాబ్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 26: కేంద్రంలో రాష్ట్రపతి పాలనను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని మన దేశంలోనే గాని, ఇతర చోట గాని ఆమోదించే లేదనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికిది బద్ధ విరుద్ధమనీ పార్లమెంటు సభ్యుడు, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి అయిన డా. హరేకృష్ణ మెహతాబ్ అన్నారు.

పార్లమెంటు సభ్యులు అందజేసిన లేఖలో శ్రీ మెహతాబ్ పైవిధంగా వ్యాఖ్యానం చేశారు.

ఈ లేఖలో ఇంకా యిలా పేర్కొన్నారు: "పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ తీర్పు. దీనికంటులకు కొన్ని సందర్భాలలో వోటర్లు పొరపాటు చేసినట్లు కనుపడవచ్చు. కాని ప్రజాస్వామ్యంలో అపార్థాలతో పోరాటం సహించడమే కాదు; అందరూ— తుదకు దేశంలో ఫీశాలురు కూడ—అలీర్పును ఆమోదించాలి. వోటర్లను పరిపక్వతలో పెట్టి వారిని సరిదిద్దే అధికారం ఏదయినా దేశంలో ఉంటే, అది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కాదు. పాకిస్తాన్, ఇండోనేషియా, నేపాల్ మున్నగు కొన్ని దేశాలలో గల పరిమిత ప్రజాస్వామ్యం అవుతుంది.

"ఎన్నికలయిన తర్వాత అధిక స్థానాలు సంపాదించిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం ఏర్పడితే యితర పార్టీల వారు కూడ వారితో చేరవచ్చు. నేడు రాష్ట్రాలలోని కొన్ని కాంగ్రెసు ప్రభుత్వాలలో కాంగ్రెసుఅభ్యర్థులను వోడించిన వారు కూడా మంత్రులుగా ఉన్నారు. ఏపార్టీ వారయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల మంచే వారికి గవర్నరు అవకాశం యివ్వాలి. కేరళలో మంత్రివర్గం ఏర్పాటు చేయరాదని కాంగ్రెస్ తీసుకొన్న నిర్ణయం విజ్ఞతతో కూడినది కాదు. ఎన్నికలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికే ఉద్దేశించబడ్డాయి. మంత్రి వర్గం ఏర్పాటుకు కేరళ కాంగ్రెస్‌కు అవకాశం యిచ్చి వుంటే బాగుండేది. రాష్ట్రాలకు సంబంధించి గవర్నరు నిర్ణయం తీసుకోవాలంటే వారిని నియమించే అధికారం కేంద్రం చేతులో గాక, పూర్తిగా రాష్ట్రపతి అధినంలో ఉండాలి. ఎన్నికలలో నెగ్గిన చాలా మందిని జైళ్లలో ఉంచడం సమంజసం కాదు."

పోచంపాడు

4వ ప్రణాళిక ఆఖరుకు పూర్తి : రావ్ వెల్లడి

("ఆంధ్ర పత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, మార్చి 26: నాలుగో ప్రణాళికాంతానికి పోచంపాడు ప్రాజెక్టు పూర్తవుతుందనీ, అందుకు అవసరమయిన సాధన సంపత్తులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చుతుందనీ, కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె. ఎల్. రావు పత్రికా విలేకరులతో యిక్కడ చెప్పారు.

డాక్టర్ కె. ఎల్. రావు నేటి ఉదయం ఇక్కడకు ఢిల్లీనుంచి విమానంలో వచ్చారు.

భూమిని పెల్లగించే పెద్ద పెద్ద యంత్రాలు, అధ్యయనాలు వల్ల పోచంపాడు పని దెబ్బ తింటున్న విషయం ఆయనదృష్టికి, తేగా "ఏదేమీ మారక ద్రవ్య పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. దేశంలో ఇతర ప్రాంతాలకు కూడా పోచంపాడు ప్రాజెక్టుకు వున్న యిబ్బందులే వున్నాయని", చెప్పారు.

"అయితే వున్నంతలో చేయవల్సిన కృషి అంతా జరుగుతున్నదనీ ఏది ఏమైనా, నాలుగో ప్రణాళికాంతానికి, ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుందని కేంద్ర మంత్రి చెప్పారు.

దేశం మొత్తంమీద ఒకే విద్యుచ్ఛక్తి గ్రిడ్ విషయంలో వున్న భయాందోళనలను డాక్టర్ రావు దృష్టికి తేగా, అఖిలభారత గ్రిడ్ యేర్పడినా, ఏ రాష్ట్రానికా రాష్ట్రం ఒక "జోన్" (మండలం)గా వుంటుందని అందువల్ల భయాందోళనలు అక్కరలేదని జవాబు చెప్పారు. పైగా విద్యుచ్ఛక్తి విషయంలో చాలా వెనుకబడి వున్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు చాలా లాభకరంగా వుంటుంది అని ఆయన వివరించారు.

శ్రీ రావు ఇక్కడనుంచి నాగార్జునసాగర్ వెళ్ళారు. అక్కడనుంచివారు విజయవాడ వెళ్ళారు.



గుంటూరులో గురువారం సాయంకాలం బల్లారి నాలా శిలువ ప్రాజెక్టు మంత్రి డాక్టర్ వెన్నాకట్టి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంలో తిరిగి బల్లారి పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేరారి నాగేశ్వరావు, ప్రాంతీయ పరిశీలన అసిస్టెంటు డైరెక్టరు శ్రీ స్వామినాథన్‌లను కూడా చూడవచ్చు

ప్రాచీన శిలా శాసనాల సేకరణ కార్యక్రమం

ఆరు లక్షల ఖర్చుతో పథకం మంజూరు

సెనేటు శాసనసభలో మంత్రి వెల్లడి

("ఆంధ్ర పత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, మార్చి 26: ప్రాచీన శిలా శాసనాల సేకరణకు ఆరు లక్షల రూపాయల వ్యయంతో కొత్త పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు రాష్ట్ర సాంస్కృతికి వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు సేటు శాసనసభలో తెలియజేశారు.

రాష్ట్రంలో అన్ని గ్రామాలలో లభ్యమయ్యే ప్రాచీన శిలాశాసనాలను సేకరించి జాగ్రత్తగా పరిశీలించిన పిదప వాటికి అన్వయ వ్యాఖ్యానాలతో గ్రంథాలుగా ప్రచురించేందుకు ఈ పథకం ఉదేశించినట్లు శ్రీ అప్పారావు తెల్పారు. అలా చేయడంవల్ల పండితులకు, పరిశోధనా విద్యార్థులకు ఆంధ్రదేశ చరిత్రలో లోపించిన విశేషాలు పూరించుకునేందుకు దోహదం చేయగలదని తెలియజేశారు.

సాహిత్య, సంగీత నాటక, లలితకళా, సైన్స్ అకాడెమీల కార్యకలాపాలను శ్రీ అప్పారావు సమీక్షిస్తూ రాష్ట్రంలో ఫొటోగ్రఫీకి ఒక అకాడమీ ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తెల్పారు.

ఏలేశ్వరం, పణిగిరి, పెద్దబంకూరు, పోచంపాడు మొదలయిన ప్రాంతాలలో జరుగుతున్న పురావస్తు త్రవ్వకాలను గురించి శ్రీ అప్పారావు వివరిస్తూ గోల్కొండబద్దగల కుతుబ్‌షాహి సమాధుల స్థలాన్ని రమణీయమైన యాత్రాస్థలంగా అభివృద్ధి పరచేందుకు వర్షాలు గైకొంటామని తెల్పారు. ఈ పథకానికి మూడు లక్షలు రూపాయలు ఖర్చవుతుంది. మధ్య యుగానికి సంబంధించిన దక్కన్ చరిత్ర ప్రచురించేందుకు 50 వేల రూపాయలతో ఒక పథకం మంజూరు చేసినట్లు తెలియజేశారు.

అమృత ధార!

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రభుత్వ పరిశ్రమలను, అజమాయిషీ చేస్తున్న పరిపాలక సిబ్బందిని, కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామేశ్వర్ తాంతియా, నేడు లోక్‌సభలో 'అమృతధార'లో పోల్చారు.

"అమృతధార అనేదనుస్తకం ఏ వ్యాధినైనా పోగొడుతుంది. అలాగే పరిపాలక సిబ్బంది కూడా, ఆర్థిక విద్యా స్వావలంబనలాంటి క్లిష్టమైన విషయాలలో నిపుణత కలిగి, ఆధునిక ఉక్కు ఫ్యాక్టరీలు, పెరీ యింబీరింగ్, ఎలక్ట్రికల్ ఫ్యాక్టరీలు నడిపించాల్సి వస్తున్నది" అన్నారాయన.

ఐతే "ప్రభుత్వంలోని ఐ. సి. యస్. తదితర అధికారులకు వ్యతిరేకంగా నేనేం చెప్పటం లేదు" అన్నారాయన.

వియత్నాంలో మరో కొరియా యుద్ధం

అమెరికాకు చౌ ఎన్ లై హెచ్చరిక

పీకింగ్, మార్చి 26: వియత్నాం యుద్ధం ఇండో-చైనాలో విస్తరించి చేస్తూ వుంటే, అమెరికా మరో 'కొరియా' యుద్ధంలాంటి యుద్ధాన్ని ఎదుర్కోవలసి వస్తుందనని శ్రీ చౌ ఎన్ లై హెచ్చరించారు.

"ఇప్పుడు అందుబాటులో అమెరికా వియత్నాం యుద్ధాన్ని విస్తరించడానికి సంకోచిస్తున్నది" అని కు డా శ్రీ చౌ ఎన్ లై ఒక టెలివిజన్ యింటర్వ్యూలో చెప్పారు.

"ఇండో చైనాను హస్తగతం చేసుకోడానికి అమెరికా యత్నాలు చేస్తూ వుంటే చైనా చేతులు కట్టుకుని కూర్చోదు" అని, పెకింగ్‌లో ఒక స్విస్ దేశంలో వుంటున్న అమెరికన్ రచయిత 'ఎడ్గార్ స్నో' అనే ఆయనకు యిచ్చిన యింటర్వ్యూలో చెప్పారు. ఈ యింటర్వ్యూ ఎప్పుడు జరిగిందో తారీఖు తెలియదుకాని, ఫ్రెంచిభాష ప్రచారంలో వున్న స్విస్ ప్రాంతంలో టెలివిజన్‌ద్వారా ప్రసారం అయింది.

చైనా ప్రధాని పైవిధంగా అమెరికను హెచ్చరిస్తూ యింకా యిలా అన్నారు:

"దక్షిణ వియత్నాం పరిస్థితులు అందోళనకరంగా మారుతున్నాయి. ఒకవేళ అమెరికా యిప్పుడు ఇండో చైనా యుద్ధ విస్తరణ చేయడమో, మానడమో అనే సంశయంలో వున్నది."

"అమెరికా చైనా వైఖరి తెల్సుకోవాలనే తాపత్రయంతో వుంది. కాని చైనా వైఖరి స్పష్టంగానే వుంది. పోతే అమెరికా కొరియా యుద్ధం చవిచూసే వున్నది కనుక వాళ్ళు ఎటువంటి పరిస్థితులను దరి కల్పించుకుంటున్నారో గ్రహించుకోవాలి" అన్నారాయన.

"అంతేకాదు, మా ప్రకటనలద్వారా అమెరికా మా వైఖరి నిస్పష్టంగా గ్రహించవచ్చును. బహుశా వారు మా మాటలు ఒకటి, చేతలు వేరొకటి అనుకుంటున్నారేమో... కాని గత పదేళ్లను సందర్భరాలుగా, స్పష్టత రిజర్వ్ చైనా ఏర్పరిచింది మొదలు అక్షరాలా అన్నదాన్నే చేశాము" అని చౌ ఎన్—లై అన్నారు.

(7 వ పేజీలో జ్ఞాపన (పకటన)

మిగ్ ఫాక్టరీ స్థాపన

బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాదు మార్చి 26: మిగ్ ఫ్యాక్టరీ విభాగాలలో ఒకటైన "ఇన్‌స్ట్రుమెంట్ ఎలక్ట్రానిక్స్"ను హైదరాబాదులో నెలకొల్పేందుకు అవసరమైన భూమిని, తదితర సదుపాయాలను లభింపజేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం "విచారించదగు జాప్యం ఏమీ చెయ్యటం లేదు"ని శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో శ్రీ వి. విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 300 ఎకరాల స్థలం అవసరం ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు 235 ఎకరాల స్థలం కేటాయించిందనీ, మిగతా భూమిని సమకూర్చడానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లుగా అయన వివరించారు. "ఉచితంగా స్థలం" అంటూ ప్రత్యేకంగా పేర్కొనటం, 1500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, అనంత నీరు సరఫరా చెయ్యడానికి, సిబ్బంది పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

శ్రీ టి. హె. ఎల్. శర్మ అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ బోధన్‌లోని ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీ 1963 — 64 సంవత్సరంలో రు.400,875లాభం సంపాదించిందని ముఖ్యమంత్రి తెల్పారు. ఆ ఫ్యాక్టరీని విస్తరించే పథకం ఏదీ ప్రస్తుతానికి లేదని చెప్పారు.

ఆర్మాయ్ పన్ను తొలగింపు

హైదరాబాద్ కార్పొరేషన్ హర్షం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 26—హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం మేయర్ శ్రీ ఎం.ఆర్. శ్యామరావు అధ్యక్షతన నేడు జరిగింది.

1965 జనవరి ఒకటవ తేదీనుండి ఆర్మాయ్ పన్ను లక్ష్య పన్ను కార్పొరేషన్ తన పరిధిలో వసూలు చేయరాదని తీర్మానం చేయడం జరిగింది.

లక్ష తీర్మానాన్ని తిరస్కరించినందువల్ల ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాన్ని చూపించవలసి తీర్మానంలో కోరారు.

పై అంశంపై ప్రదేశాధ్యక్షుల గోస్వామి ప్రభృతులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కార్పొరేషన్ గుర్తించింది. ప్రతిపక్షానికిచెందిన 18మంది కార్పొరేటర్ల కోరికపై ఆర్మాయ్ పన్ను రద్దు అంశంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

లక్ష తీర్మానాన్ని తిరస్కరించినందువల్ల ప్రదేశాధ్యక్షుల గోస్వామి మరి 14 మంది సభ్యులు సమావేశంనుంచి నిష్క్రమించారు.

మ్యాన్స్‌ఫీల్డ్

కండ బలంగల ట్రాక్



అధిక బలిష్టం, అధిక భద్రత, అధికమైళ్ల నడక కోసం
-మ్యాన్స్‌ఫీల్డ్ ట్రక్ ట్రెడ్ (మడ్డీ మైలర్ లేక హైబార్) కొనండి

MRF

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేత నిర్మించబడినవి.
కలి నవత్సరములు టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

MAS-3-73 TL

క్రిష్ణలంకలో అగ్ని ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

నిప్పు ముట్టుకొన్న ప్రాంతానికి బాగా కిందికి పోవాలి. ఆ పోవటంలో వేగాన్ని ఎంత అదుపులో పెట్టినా చేరిన జన సమూహాన్ని దాటుకుంటూ సకాలానికి చేరటం కష్టసాధ్యమైన పని. ఈ హడావుడిలో టౌన్ సర్వీస్ ఆఫీసరు వేలి ఉంగరం ఎక్కడో జారిపడి పోయింది. అది తన పెళ్లినాడు నూరుగు బంగారంతో ప్రియురాలు బహూకరించిన ముద్దుటుంగరపు కానుకట.

బాపయ్య అనే అతని ఇల్లు మొట్టమొదటిగా నిప్పు ముట్టుకుంది. అప్పుడు అతను గాని అతని తాలూకు మనుష్యులు స్త్రీలు గాని పురుషులు గాని ఎవ్వరూ ఇంట్లో లేరట. పోయిన సంవత్సరపు దసరాలలో అప్పుచేసి పాక వేసుకున్నాడట. ఆ ఇంటికి నలు వైపులా ఇండ్లున్నాయి. ఆ ఇండ్లలో స్త్రీలు కుర్చోని మాట్లాడుతూనే ఉన్నారు. ఒక వైపున ఉన్న దాదా ఇంటికి ముందున్న వందిరి కాలిపోయింది. ఆ ఇంట్లో కిటికీలో మంచి పక్కఇంట్లో మంటలు లేవటం గమనించి కేకలు వేశారట. అవతల పక్కింట్లో ఒక స్త్రీ అప్పుడే స్నానానికి పోయి స్నానం చేస్తుండగా ఈ కేకలు విని స్నానం మాని హడావుడి చేయటం మొదలు పెట్టిందట. ముందు వైపున కూడ ఇంట్లో ఆడవారున్నారు. ఎవరైనా వచ్చినట్లు గాని, నిప్పు అంటించినట్లు గాని ఎవ్వరు చూడ లేదు. ఊహించడమూ లేదు. మొట్ట మొదటగా కాలిన ఇంట్లో ఒక మూల పంట చేసుకునే భాగం. ఇంట్లో ఎవ్వరూ లేరు. మరి ఎలా నిప్పు రేగిందో ఏమో వైనా కప్పు అంటుకుంటదట. ఇంత పెద్ద ఎత్తున ఇళ్ల కాలటం ఈ సంవత్సరానికి ఇదే మొదలు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీవి. హనుమంతనాయుడు, గ్రామీణ పోలీసు సూపరింటెండెంటు శ్రీఇ. గోవిందరాజులునాయుడు, స్పెషల్ బ్రాంచి ఇన్స్పెక్టరు శ్రీ ఎం. లక్ష్మయ్య నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సింగరాజు ఇంకా ఇతర ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో వచ్చి తనిఖీ చేశారు. అక్కడ జరిగిన విచారణ బట్టి అది కేవలం ప్రమాద వశాత్తు జరిగినట్టుగానే వారు భావిస్తున్నారు. ఎవరైనా ఏమైనా చేసినట్టు అనుకోవాలంటే ఆధారం కనుపడటంలేదని భావిస్తున్నారు. ప్రాంతీయ ఫైర్ ఆఫీసరు శ్రీ టి. కృష్ణమూర్తి, డివిజనల్ ఫైర్ ఆఫీసరు శ్రీమల్లికార్జున మూర్తి, అసిస్టెంటు ఫైర్ ఆఫీసరు శ్రీ టి. భారతరావు టౌన్ ఫైర్ ఆఫీసరు శ్రీ ఎం. టి. ఇబ్రహీం తమ సిబ్బందితో ప్రమాదస్థలాలను చల్లార్చారు.

ఇళ్లు ప్రమాదంవల్ల పాలిపోయినా లేక ఏవిధంగా నష్టపోయినా కొందరు పూరి కున్నారు అనేది ప్రస్తుతానికి చెప్పటం సాధ్యం. కాని దీని నివారణ భాగవతం ఎలాగో ఉండి ఉంటుంది. ఈ అనుమానానికి ఆధారం లేక పోలేదు. మొన్న రాత్రి తెల్లవారుజామున 3—30 గంటలు మూడు రాత్రులు గల ఇళ్లు ఒకటి తగలబడి పోయింది. అప్పటి నుంచి అక్కడి ప్రజలలో ఏదో వాంతి వ్యాపించింది. కొందరు పనుగ్గు నక్కుకొని ప్రయాణానికి సిద్ధమైనారు. కొందరు అప్పుడే ఇళ్ళు ఖాళీ చేసి పోయారు.

ఎక్కడ నిన్న మళ్లీ ప్రారంభమయిందా అన్న మాట.

విద్యాశాఖ పదులు

(1 వ పేజీ తరువాయి)

మంది ఉపాధ్యాయులను ఉపయోగించుకుంటూ వుంది.

"మూడవ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోను మాధ్యమిక పాఠశాలలో 1.38లక్షలమంది పిల్లలు అదనంగా చేరారు. ఈ ప్రణాళిక ఆఖరు నాటికి 2.58 లక్షల మందిని చేర్చాలని లక్ష్యం. ఈ సంఖ్య పూర్తి కాగలదనే అనుకుంటాను.

"సెకండరీ విద్యకు సంబంధించి 400 హైస్కూల్స్‌ను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మారాలనుకున్నాం కాని 93 ను మాత్రం మార్చాం. ప్రణాళిక పెట్టుబడి పరిమితమైనందున, ఈ మార్పిడీ కార్యక్రమాన్ని వాయిదా వేయవలసి వచ్చింది. జిల్లా పరిషత్ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులను చాలావరకు ఏర్పాటు చేయడం జరిగింది. "భాషలను బోధించే అధ్యాపకులుగా ఎక్కువ మందిని ఆకర్షించేందుకు ప్రభుత్వం 500 ఉపకార వేతనాలను ఏర్పాటు చేసింది. నెలకు రు 60 వంతున ఏడాదిలో పది నెలల పాటు ఈ ఉపకార వేతనాలు యిస్తారు. ఈ విధంగా నాలుగు సంవత్సరాలు యిస్తారు. ఈ ఉపాధ్యాయుల వేతన స్కేల్స్ కూడ ఈ ఏడు మెరుగు అయ్యాయి.

"నాలుగో ప్రణాళికలో విద్యకు తృతీయ ప్రణాళికలో విద్యకు కేటాయించిన మొత్తానికి మూడు రెట్లు ఉండవచ్చు. కొత్త అవసరాలను తీర్చే దృష్టితో, 65—66 లోనే తనిఖీ వ్యవస్థను పునర్వవస్థీకరించి పటిష్ఠం చేయదలచాం. అదే విధంగా నాలుగవ ప్రణాళిక అవసరం నిమిత్తం తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలోనే ఉపాధ్యాయులకు శిక్షణ నిమిత్తం అధిక సౌకర్యాలను కలుగ చేయవలసి ఉంది.

సెకండరీ, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలకు జీతాలు విద్యార్థి వేతనాలు, ప్రతిభావంతులైన వారి కిచ్చే ఉపకార వేతనాలు బడ్జెట్‌లో రు.9,92,500 కేటాయించాము.

గ్రంథాలయాలు, పాఠ్య పుస్తకాల ప్రెస్, ఎస్. సి. ఇ. ఆర్. టి. మున్నగు వాటి అభివృద్ధిని కూడ ముఖ్యమంత్రి వివరిస్తూ ఇలా అన్నారు: "పిల్లల గ్రంథాలయాన్ని బాగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఉంది. ఇప్పుడు దీనిని మరో పెద్ద భవనంలోకి మార్చి, ఇతర సౌకర్యాలు చేయబడతాయి. పబ్లిక్ గార్డెన్స్‌లో పిల్లల నిమిత్తం దృశ్య శ్రవ్య యంత్ర పరికరాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. వీటికి సంబంధించి 25 పథకాలను రూపొందించారు. ఇందుకు రు 90 లక్షలు ఖర్చు అవుతుంది. ఈ పథకం ప్రకారం 300 బ్రాంచి గ్రంథాలయాలు, నూరు పుస్తక డిపాజిట్ కేంద్రాలను నెలకొల్పుతారు."

మీరాంగులను—ముఖ్యంగా అంధులకు—సౌకర్యాలు కలుగ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, హైదరాబాద్‌లోని ప్రభుత్వ కేంద్ర గ్రంథాలయంలోను, ప్రాంతీయ, జిల్లా కేంద్ర గ్రంథాలయాలలోను బ్రెయిల్ విభాగాలను ఏర్పాటు చేయదలచామని అన్నారు.

"లోకల్ లైబ్రరీ అథారిటీల పరిపాలనను కట్టుదిట్టం చేసేందుకు ఈ అథారిటీల ఉద్యోగులను నాలుగవ ప్రణాళికలో కాస్త్రీ ప్రభుత్వపరం చేయవలసిందే.

"1965—66 లో విశాఖపట్టణంలోని ప్రభుత్వ పబ్లిక్ లైబ్రరీలో లోతు శాస్త్రంలో డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నాము. వచ్చే ఏడాదిలో నాగార్జునసాగర్‌వద్ద ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పేందుకు కేంద్రం అంగీకరించింది.

"1965—66 లో ఉపయోగించేందుకు జాతీయం చేసిన ఏడవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకాలను ప్రచురణను పాఠ్య పుస్తక ప్రెస్ నిర్వహిస్తుంది. ఈ ఏడు ప్రాథమిక తరగతులు, ఆరవ తరగతికి అవసరమైన అన్ని అలుగు పుస్తకాలను ఈ ప్రెస్‌లో ముద్రించారు. 1965—66 లో ఉపయోగించే ఇంగ్లీషు, హిందీ పుస్తకాలను జాతీయం చేసే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. పాఠ్య పుస్తకాల ముద్రణ, ప్రచురణలను ఒక నిష్ణ స్వతంత్ర సంస్థకు అప్పగించే యత్నం చేయదలచాం. దీనికి సంబంధించిన చట్టపరమైన సవరణ ప్రస్తుత సెషన్‌లో శాసనసభ ముందు పెట్టడం కూడ జరిగింది."అన్నారు ముఖ్యమంత్రి.

స్వరణ్ సింగ్ పరిటన

(1 వ పేజీ తరువాయి

అభిప్రాయాన్ని బాహాటంగా ప్రకటించారని శ్రీ ముఖర్జీ ప్రభుత్వానికి గుర్తు చేశారు.

భారత ప్రభుత్వం సంశయాత్మక వైఖరిని అవలంబించిందనే విమర్శను శ్రీ స్వరణ్ సింగ్ నిరాకరించారు. పెద్ద రాజ్యాంగం గాను, అట్టి వ్యవహారాలలో బాధ్యతాయుతంగా మెలగే దేశం గాను మన అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రకటించామనీ, దీనిని సంశయాత్మక వైఖరిగా గౌరవనీయ సభ్యుడు భావించడం విచారకరమని ఆయన అన్నారు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ కిషన్ పట్నాయక్ ప్రశ్నకు సమాధానం చెబుతూ వియత్నామ్‌లో ఈ విషవాయు ప్రయోగం వల్ల కలిగిన హాని పరిమితిని గురించి ప్రత్యక్ష సమాచారమేమీ అందలేదనీ, అయితే ఆ రకం రసాయనిక వాయువుకు గురి అయిన వారికి వికారం కలగడం, వాంతులు రావడం, తాత్కాలికంగా అస్వస్థత ప్రాప్తించడం జరుగుతుందనేది లోకవిదితమని ఆయన అన్నారు.

చైనా పాకిస్తాన్‌ల కబంధ హస్తాలు: శ్రీ చవాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 26: విదేశీయమైన సంఖ్యా బలంగల చైనా సైనిక శక్తిని ఎదుర్కొనటానికి అవసరమైన ఆయుధ సమీకరణను మన సైన్యానికి సమకూర్చి బహుముఖ శక్తివంతంగా తయారు చేయటమే రక్షణ శాఖ తయారు చేసిన అయిదు సం॥ కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే పంచవర్ష ప్రణాళిక లక్ష్యమని శ్రీ చవాన్ నిన్న అన్నారు.

రక్షణ శాఖకు చెందిన పార్లమెంటు సంఘం సంఘంలో ఆయన ప్రసంగిస్తూ మన దేశపు ఉత్తర సరిహద్దులలో 14, 15డివిజన చైనా సైన్యం కేంద్రీకరింప బడివున్నదని తెలియ జేశారు.

దేశంలో అన్నిరంగాలలో అభివృద్ధి చెందే శాస్త్ర విజ్ఞానంపై రక్షణోత్పత్తిలో శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందటం ఆధారపడి వుంటుంది.

మన దేశంలో కోపోద్రేకాలు రెచ్చగొట్టటానికి పాకిస్తాన్ బుద్ధిపూర్వకంగా ప్రయత్నం చేస్తున్నది. వివాదాస్పదమైన విషయాన్ని పరిష్కరించాలనే ధోరణి పాకిస్తాన్‌కు లేదు. అయితేనేమి మనం మన జాగ్రత్తలో వుండాలి. కాని అందుకు చెందితే చైనా పాకిస్తాన్ కబంధ హస్తాలలోకి మనం నెట్టి పోయే ప్రమాదం వున్నదని శ్రీ చవాన్ అన్నారు.

చైనా, పాకిస్తాన్‌లు కలసి యిటీవల కొనసాగిస్తున్న చర్యల పట్ల ఒక సభ్యుడు ఆందోళన వ్యక్తపరిచారు.

సభ్యుల ప్రశ్నలకు సమాధానం యిస్తూ శ్రీ చవాన్ పాటశాలల స్థాయిలో ఎన్. సి. సి. నిర్బంధం చేయడానికి తాను సుముఖుడిని కానని అన్నారు.

త్వరలోనే

బెంగుళూరు

రాత్రి సర్వీసు ద్వారా కలుపబడును

ఏప్రిల్ 1వ తేదీతో వేసవి విమాన సర్వీసు వేళలు కొత్తగా
(పవేశపెట్టనున్నారు. ప్రతిదినము కొత్తపల్లి సర్వీసు ద్వారా బొంబాయి,
మద్రాసులకు కలుపబడును. అదేమొదలు బెంగుళూరు మద్రాసును
40 నిముషాల మధ్యలో బొంబాయినుండి 90 నిముషాల మధ్యలోను -
మరియు ఢిల్లీనుండి - మద్రాసులో తగులుతూ,
ఇంచుమించు గంటల దూరంలోను వుండగలదు.

IC-171	Flight Number			IC-172
1210	D	BOMBAY	A	1220
1340	A	BANGALORE	D	1045
1410	D	BANGALORE	A	1010
1450	A	MADRAS	D	0930

వివరములకు మీ సమీపమునందలి ఇండియన్ ఆఫీసులో సంప్రదించండి

INDIAN AIRLINES



IAC-2180



గ్రామ పంచాయితీలు, గ్రామోద్ధరణ సంఘాలు, పట్టణములు, పల్లెల పునరుద్ధరణ ప్రణాళికలు ప్రమాదకరముగా అనారోగ్యకరములు మరియు పురాతన పద్ధతులను అనుసరించి పూర్వ బావులను సంపన్నం అమరుస్తున్నారు. యీ అధునిక పద్ధతికి ముఖ్యముగా రోగ్యకరమైనవి.—

మైయర్స్ లేక ఎలక్ట్రిక్ పంపులు



ప్రతి గృహ యజమాని కోరేవి.

పంపుద్వారా నీరు... ప్రతి గృహ యజమాని స్వప్నము

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రై. లి.,
330, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాస్-1

MAS-77 TEL

గంటల పంచాంగం

శ్రీ క్రోధినామ సం. పల్గుణ బ. దశమి శనివారం

1965 సం. మార్చి 27 శనివారం ఆదివారం తిథి: రా. 12—0; ఉ. షా: సా. 4-56; వర్జ్యం: రా. 9-18 మొదలు 11-3 వరకు

1965 సం. మార్చి 28 ఆదివారం ఆదివారం తిథి: రా. 1—46; శ్రవణం: రా 7-15; వర్జ్యం: రా. 11-36 మొదలు 1—21 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

కొత్త రైల్వే మండలం

—:o:—

కొత్త రైల్వే మండలం ఇది వరలో అనుకొన్నట్లు రేపు ఏప్రిల్ 1నుంచి ఏర్పడడం లేదు. శాసన సభలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పిన దానినిబట్టి దీని ఏర్పాటు 6 నెలలుపాటు వాయిదాపడేట్టు వున్నది. ఎందుకు వాయిదా పడుతున్నదో రాష్ట్రప్రభుత్వానికి కూడా తెలిసినట్లు లేదు. ఇది విచిత్రమే. నూతన మండల కార్యాలయాలకు భవనాల కొరతవల్ల ఇది వాయిదా పడడం లేదని రాష్ట్ర మంత్రి అంటున్నారు. కాబట్టి ఇందుకు వేరే కారణం ఏదైనా వుండాలి.

ఇంతవరకు సదరన్ జోన్ అనే పేరుతో దక్షిణాదిని ఒక బృహన్ మండలం పని చేస్తున్నది. ఇది కొన్ని రాష్ట్రాల మీదుగా వ్యాపించి వున్నది. ఇప్పుడు కొత్త మండలం ఏర్పడుతున్నది కాబట్టి దీనికి కొంత సిబ్బందిని, కొంతమంది ఉన్నతాధికారులను నియమించాలి. కనుక ఈ ఏర్పాట్లకోసమే ఆలస్యం జరుగుతూ వుండవచ్చు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు వారు, దక్షిణ మండలం అధికారులు కూడా ఒక ముఖ్య విషయం గుర్తు పెట్టుకోవాలి. కొత్త మండలం ఏర్పాటు పేరుతో ఆంధ్రప్రాంతంలో చిరకాలంగా పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల సీనియారిటీ మొదలైనవి దెబ్బతినకుండా చూడాలి. అయితే ఎక్కడ వున్న ఉద్యోగులను అక్కడే ఉంచి మండలం ఏర్పాటుచేస్తే బాగుంటుందన్న మాట.

ఇప్పుడు గుంతకిల్లు డివిజన్‌ను గానీ విశాఖపట్నాన్ని గానీ ఈ కొత్త మండలంలో చేర్చే పని తొందరలో జరగవలసిన అవసరం లేదు. ఆ డివిజనులు పూర్వం నుంచి వున్నట్లే ఈ మండలంలో చేర్చినప్పటికీ జరగవలసిన పని క్రొత్తగా ఏర్పడుతున్న ఈ మండలంలో గుంతకిల్లు డివిజన్ చిరకాలపు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి చేస్తున్నారు. వారే ప్రాంతాన్ని ఈ మండలంలో చేర్చడం విషయం ఇంకా ఆలోచించవలసివున్నదని రైల్వే అధికారులు అంటున్నట్లు ముఖ్య మంత్రి తెలియజేస్తున్నారు కొత్త మండలం ఆర్థికంగా సుస్థిరంగా ఏర్పడే చేయాలంటే గుంతకిల్లు డివిజనును మాత్రమే గాక వాల్తేరును కూడా చేర్చవలసి వస్తుంది. గుంతకిల్లు డివిజను నుంచి ఒక్క ఇనుము రవాణా వల్లనే మద్రాసు మొదలైన దక్షిణాది రేవులకు వస్తున్న ఆదాయాన్ని పరిశీలిస్తే ఇది ఎంత అవసరమో అర్థమవుతుంది. అదే విధంగా విశాఖపట్టణం డివిజన్ విషయంకూడ. ముఖ్యమైన ఈ రెండు డివిజన్లను కలుపకుండా కొత్త రైల్వే మండలం ఏర్పాటు చేయడంలో ఏ మాత్రం ఔచిత్యం కనిపించదు. గుంతకిల్లు ప్రాంతం మద్రాసు రాష్ట్రంలోని రేవులకు ఎంత దూరమో ఆంధ్ర ప్రదేశ్ లోని రేవులకు కూడా అంతదూరం. అందువల్ల దీన్ని మొదట్లో ఈ మండలం నుంచి నుంచి తొలగించడం, హుబ్లీ డివిజన్‌ను చేర్చడం ఈ రెండూ అర్థంలేని పనులుగా కనిపిస్తాయి.

ఈ పొరపాట్లను ఇప్పుడు రైల్వే బోర్డు పెద్దలు గమనించి వుంటారు. అందుకే గుంతకిల్లును కొత్త మండలంలో చేర్చడానికి సుముఖ భావం చూపుతున్నారు. ఇదే విధంగా విశాఖపట్టణం డివిజన్ విషయంలో కూడా వ్యవహరించవలసి వుంటుంది. ఒక రైల్వే మండలాన్ని ఏర్పాటు చేస్తున్నప్పుడు దానంతటది సమగ్రంగా స్వయంసమర్థంగా పని చేసేందుకు వీలుగా ప్రాంతీయ అవసరాలను దేశ అవసరాలను సమన్వయపరచి తీర్చగలవిధంగా ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం.

—:o:—

కరీంనగర్ ప్రభుత్వ కళాశాల భవనాలు

ముఖ్యమంత్రి శంకుస్థాపన

హైదరాబాదు, మార్చి 25 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం కరీంనగర్‌లో రూ 20 లక్షలతో నిర్మించే ప్రభుత్వ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేస్తూ, విద్యా ప్రమాణాలను పెంచడానికి, అధ్యాపకులు విద్యార్థులతల్లితండ్రులమధ్య సన్నిహితసంబంధాలను వృద్ధిచేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ కళాశాలలో 700 మంది విద్యార్థులు చదువుకున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనంతరం రూ 4.50 లక్షల వ్యయంతో నిర్మిత మయ్యే మార్కెటింగ్ కమిటీ భవనాలకు శంకుస్థాపన చేస్తూ, తెలంగాణలో ఉన్న రెగ్యులేటెడ్ మార్కెటింగ్ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి వర్తింప జేసే బిల్లును జూన్ మాసంలో ప్రభుత్వం వారు తేగలరని, దానితో వాణిజ్యాభివృద్ధి సక్రమంగా జరుగగలదని ఆశిస్తున్నామని అన్నారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జె. చొక్కారావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

—:o:—

గృహాల కేటాయింపు సమస్య

ప్రధానమంత్రికి నివేదిస్తానని మగుం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25 : నందిగామ రెడ్డి కాలనీలో ఇండ్లను, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ వారు మంత్రుల జంపుకు లక్షి లదిలరుంటు కేటాయించిన విషయంలో త్వరలో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై, కేంద్రపరిశీలనాంగశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్‌ఖన్నా గారలకు తానుదినత పత్రం సమర్పించ నున్నట్లు రాష్ట్ర శాసన పరిషత్తులో కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ మగ్దుం మొహిద్దీన్ ఒక ప్రశ్నకు గోష్ఠిలో తెలియజేశారు.

గృహ నిర్మాణ సంస్థ పునర్వ్యవస్థీకరించని సమయంలో, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అధ్యక్షుడుగా ఉన్న ప్రభుత్వోద్యోగులతో కూడిన తాత్కాలిక సంఘం ఈ కేటాయింపులు చేసిందని శ్రీ మగ్దుం తెల్పారు.

దాని వల్ల మంత్రులు బాధ్యత మరింత ఇనుమడించిందని అన్నారు.

ఈ కేటాయింపులను రద్దుచేసి, పరిస్థితులను చక్కదిద్దవలసి, ఆ పని చర్యలు తీసుకోవాలని, ఆయన సూచించారు.

పన్నుల విధానం

—పునరాలోచన అవశ్యకత

సంయోజిత పన్నుల వ్యవస్థ అనే భావనికి ప్రొఫెసర్ నికొలస్ కాల్డార్ అనే ఆంగ్లేయుడు మూల పురుషుడు. ఆదాయపు పన్ను, ఎస్టేటు పన్ను, పెట్టుబడి లాభం పన్ను, తదితర పన్నులు మామూలుగా ఉన్నాయనుకున్నప్పుడు సంపద పన్ను, ఖర్చుపన్ను అదనంగా విధించడమే ఈ సంయోజిత పన్నుల వ్యవస్థ. పంపదపన్ను, ఖర్చు పన్నులను విధించబోయేముందు ఆదాయపు పన్ను కొక గరిష్ఠ పరిమితి నిర్ణయించాలని ప్రొ. కాల్డారే భారత దేశానికి సలహా ఇచ్చారు.

—ఎం. ఆర్. మసాని
(పార్లమెంటు సభ్యుడు)

ఆదాయపు పన్ను ఏ దశలోనూ రూపాయికి 7 అణాలు మించి ఉండరాదని ఆయన అన్నారు. మరో విధంగాచెప్పాలంటే ఒక ప్రక్క వ్యర్థంగా పడిఉన్న సంపదపై పన్ను విధిస్తూ వేరొక ప్రక్క ఆదాయం కలిగివుండి దానిని ఉత్పత్తికి వినియోగించడంలేని వారికి ప్రోత్సాహం కలిగించడం ఆయన అభిప్రాయం. కాని మన దేశంలో జరిగింది మరొకటి.

ప్రత్యక్ష సంపదల అదనపు భారం ఉత్పత్తిదారులపై పడింది. ఇక ఉత్పత్తిని ప్రోత్సహించే విషయంలో శ్రీ కాల్డార్ చూపించాలన్న సదుపాయాలను విస్మరించటమూ జరిగింది.

పన్నుల విధానం అంటే అక్కడా ఇక్కడా పనిచేసే కొద్దిమంది సంపన్నులకే సంబంధించినదికాదు. ఈ పన్నుల విధానం ప్రజా శ్రేయస్సులో ముడిపడి ఉంది. దారిద్ర్యాన్ని తొలగించాలంటే, దేశంలోని సంపదను పెంచటమే పన్నుల విధానపు లక్ష్యం కావాలి.

దేశ శ్రేయస్సు దృష్ట్యా సంపద ఉత్పత్తికి వినియోగపడటం చాల మంచిది. అలా కాక, ఇప్పుడున్నట్లుగా సంపదమీద విపరీతమైన పన్నులను కట్టి సాధించే ధోరణిలో విధిస్తే ఆ సంపద పెట్టుబడి రూపంలో ముందుకు రాదు. అందువల్ల, ఆర్థికాభివృద్ధి దెబ్బతింటుంది. మన దేశానికి ఈ నాడు పెట్టుబడుల అవసరం ఎంతైనా ఉందని మనం గుర్తుంచుకోవాలి.

పాతకాలపు బూజు పట్టిన సోషలిస్టు భావాల కనుగుణంగా మన ప్రభుత్వం తన ప్రస్తుత ఆర్థిక విధానాన్ని రూపొందిస్తున్నది. ఈ పాత భావాలను జర్మన్ సోషల్ డెమోక్రాట్లు, బ్రిటిష్ లేబర్‌పార్టీవారూ తదితర ప్రగతిశీలురైన యూరోపియన్ సోషలిస్టు పార్టీలవారూ ఏనాడో చెత్త కుప్పలో పారవేశారు.

అధిక పన్నును విధించడం ద్వారా కానీ, జాతీయకరణవల్ల కానీ శ్రేయోభివృద్ధి చేయలేమని వారు గ్రహించారు. అందుకు కారణం ఏమిటంటే శ్రేయస్సు సంపదను సృష్టించటంపై ఆధారపడి ఉంది. సంపదను సృష్టించాలంటే కష్టపడి పనిచేయటానికీ, పొదుపు చేసి పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహం ఉండాలి.

ప్రజానీకానికి ముఖ్యంగా కడుపేదలకు ఇష్టపడకన్నా బాగా జీవించే అవకాశాలు కలిగించాలని మనం కోరుతున్నాం. అయితే శ్రేయస్సును కోరటంవేరు. శ్రేయోరాజ్యాన్ని కోరటంవేరు. శ్రీ జయప్రకాష్ నారాయణ్ అన్నట్లు శ్రేయోరాజ్యం 'వ్యాపిస్తున్న పక్షవాతం' లాంటిది. ఇది ప్రజల సృజనశక్తిని నశింపచేస్తూ, దేశీయ ఆర్థిక పటిష్టతను నాశనం చేస్తుంది. మరో విధంగా చెప్పాలంటే 'శ్రేయస్సు' 'రాజ్యము' పరస్పర భావ ప్రతిపాదనలు. రాజ్యానికి సంబంధించి శ్రేయస్సుఅతి స్వల్పం. రాజ్యమనేది ముఖ్యంగా పరిపాలనా, అజమాయిషీ, పోలీసు వ్యవస్థలతో కూడిన ఒక యంత్రం. అలాంటి పోలీసు యంత్రాంగం ముఖ్యంగా శ్రేయస్సు కోసమే ఉద్దేశింపబడలేదు. ప్రజలు వాంఛిస్తున్న, అనుభవించదగిన వస్తువులను సదుపాయాలను, సౌభాగ్యాన్ని విస్తృతంగా ఉత్పత్తి చేయటం ఏర్పాటు చేయడం ద్వారానే శ్రేయస్సును సాధించవచ్చు. పనిని శ్రేయస్సునే వాంఛిస్తుంటే, దారిద్ర్యం మీద యుద్ధం ప్రకటించాలనుకుంటే సత్యమైన వ్యావసాయక ప్రాతిపదికపై ఆధునిక పారిశ్రామిక సమాజాన్ని నిర్మించవలసి ఉంటుంది.

ప్రజాశ్రేయస్సు కోరను సంపదను సృష్టించటానికై, ఆధునిక పారిశ్రామిక సమాజానికి కొత్త భావాలు, కొత్త సాంకేతిక నిపుణులు, కొత్త పరికరాలు అవసరం. యుగోస్లేవియా, పోలెండు, ఇప్పుడు రష్యా వంటి కమ్యూనిస్టు దేశాలు కూడ ఈ విషయాన్ని గుర్తించి ప్రస్తుతం లాభార్జన దృష్టిదాన్ని కొద్దిమేరకు వ్యాపార పోటీని క్రమ క్రమంగా ఆహ్వానిస్తున్నాయి. మనం ప్రగతి పథంలో సాగాలంటే పాత భావాలనూ, పిల్లిత పద్ధతులనూ అనుసరించరాదు. సంపదను త్వరిత గతిన మితిలేనంగా అభివృద్ధి చేయటమే మన లక్ష్యం కావాలి. ఇతరేతర ప్రజలు భూపంతులయ్యేందుకు మనం ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండులవలె మన దేశం కూడ సాధ్యమయినంతవైపున ప్రజా స్వామ్య దేశంగా నిర్మించేట్లు చేయటమే మన ధ్యేయం కావాలి.

ఈ పద్ధతిలో కృషి జరగాలంటే, తన స్థితిగతులను మెరుగు పరచుకోవాలని సామాన్యునిలో ఉండే వాంఛను ప్రభుత్వం వినియోగించుకోవాలి. జీవన సౌభాగ్యాన్ని అనుభవించి ఆనందించే అవకాశాలను మన గ్రామాలలోని కోట్లాది ప్రజలకు కలిగించాలి. వినియోగం వస్తువుల కొనుగోలుకూ, కొంత సౌభాగ్యాన్ని సాధించుకోవటానికీ, వారికి అవకాశాలు కలిగించాలి. అదే నిజమైన శ్రేయస్సు! అదే నిజమైన సాంఘిక న్యాయం. ఇలా చేయటంవల్ల దేశంలో పారిశ్రామిక ఉత్పత్తులకు దేశంలోనే విస్తృత విక్రయాలు లభిస్తాయి. అంతేకాక మన ప్రజలలో కొనుగోలు శక్తి అదే సమయంలో వృద్ధి అవుతుంది. అందువల్ల మన జీవితాన్ని సుఖమయం చేసుకోవటానికి కనుగొనబడిన వస్తువులను వారు కొనులుగుతారు.

వ్యవసాయంలోనూ, పరిశ్రమలలోనూ పెట్టుబడి పెట్టదగినంత ద్రవ్యాన్ని ప్రజలు పొదుపు చేయలేకుండా ఉన్నారని, అందువల్ల వారిపై పన్నులు విధించి ఆ ద్రవ్యాన్ని ప్రభుత్వం పెట్టుబడికి వినియోగించవచ్చు అని వాదం ఉంది. అయితే అధిక పన్నుల వల్ల, వస్తువుల వద్దగల ధనాన్ని ప్రభుత్వం స్వీకరించటం అర్థాభివృద్ధికే భంగకరం కాగలదు. అధిక పన్నుల ద్వారా ప్రభుత్వం సమూలుచేసే ప్రతి రూపాయా లంచమూలు చేయబడని పక్షంలో ఇతోధిక లాభార్జనా దృష్టితో ఉత్పత్తికే పెట్టుబడి పెట్టబడుతుంది. ఆ రూపాయి ప్రభుత్వం చేతుల్లో పడినప్పుడు వృథా వ్యయానికే నోచుకుంటుంది. ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ లాభదాయకమైన సంస్థ నెక్కడా సృష్టించలేదు. భారతదేశం ఇందుకొక మినహాయింపు కాదు. ఉత్పత్తి పెట్టుబడి పెట్టటానికి అవకాశం వ్యక్తులనుంచి అధిక పన్నుల ద్వారా సేకరించబడిన ప్రతి రూపాయా, ఈ దేశంలోని ప్రభుత్వ పరిశ్రమలలో, వాణిజ్య కార్యకలాపాల్లో ద్యోతకమవుతున్న విధంగా వ్యర్థమే అవుతుంది.

సాంద్ర వ్యవసాయ పథకాలకు కేంద్రం పోర్టునిధి సహాయం

శాసనసభలో మంత్రి బలరామిరెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 25:

సాంద్ర వ్యవసాయ పథకాలకు (ప్యాకేజీ పథకాలకు) పోర్టునిధి, కేంద్రప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ కలిసి వ్యయం చేస్తున్నట్లు శాసన సభలో వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి "సవరింపబడిన ప్యాకేజీ పథకాల విషయంలో మాత్రం పోర్టునిధి వేయబడలేదు లేదు"వారు.

సాంద్ర వ్యవసాయ అధిక ప్రాంతాలలో, జిల్లా, బ్లాకు, గ్రామ స్థాయిలో వుండే అధికారులు, ప్యాకేజీ పథకంలో వారికన్నా తక్కువగానే వుంటారు అని మంత్రి అన్నారు. లాబోరేటరీ పరికరాలు, వర్క్ షాపు మున్నగునవి జిల్లా సాంద్రవ్యవసాయ పథకంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు.

ప్యాకేజీ పథకంలో రైతులకు అవసరమైన మేరకు పరపతి కొనుగోలుచేయబడుతుంది. అయితే సాంద్ర వ్యవసాయ పథకంలో అది సాధ్యమైనంత మేరకే వుంటాయని ఆయన వివరించారు.

ఇప్పుడు సవరింపబడిన ప్యాకేజీ పథకం ఉన్న ఫీర్కాలన్నింటిలోను ప్యాకేజీ పథకం అమలు చేయాలి అంటే రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు సిబ్బంది నియమిత్తం చాలా ఖర్చు అవుతుంది. ఎందుకంటే, యీ పథకాలకు పోర్టునిధి సహాయం లేదు. పోతే అంత వ్యయం రాష్ట్ర ప్రభుత్వం భరించలేదు. ఇక వాటినంత పరపతి సౌకర్యం పెరిగించడం కూడా మరో క్లిష్టమైన సంగతి అని మంత్రి వివరించారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ, అదనపు కాంట్రాక్టర్లనుంచి (ప్రభుత్వానికి గత మార్చి 30 వ తేదినాటికి రూ. 56, 62,194 లు రావల్సి వున్నదని మంత్రి ప్రకటించారు. వీటిని వసూలు చేయడానికి తీసుకున్న యితర చర్యలలో, 4 గురు ప్రత్యేక డిప్యూటీ తాసిల్దారులను తెలంగాణా ప్రాంతాన నియమించడం కూడా వున్నది. ప్రత్యేకంగా ముగ్గురు అసిస్టెంట్ కన్సర్వేటివ్ అను కూడా పేర్కొన్నారు.

4 నెలలలోపే మిత్రా సంఘం నివేదిక

మంత్రి ఎ. సి. పెల్లాడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25: పరస్పర సహకార వర్యల విషయమై మిత్రా సంఘం మరో నాలుగు మాసాలలో తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించ గలదని పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఈ నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

డా॥ టి. వి. ఎస్. చలపతిరావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ బుడమేరు మళ్లింపు కాలువ నిర్మాణానికి రు. 62 లక్షలు అయిందని మంత్రి తెల్పారు. ఈ పథకానికి ఆదిలో రు.38.093 లక్షలు ఖర్చు అంచనా వేయబడిందనీ, దరిమిలా ఆ అంచనా రు. 64.187 లక్షలకు సవరింపబడిందనీ ఆయన చెప్పారు.

కృష్ణా జిల్లా ప్రాంతంలో సుమారు 20 వేల ఎకరాల భూమికి నీటి సరఫరా కల్పించే నిమిత్తం, 75 వేల క్యూసెక్కుల నీరు కృష్ణానదిలోకి మళ్లించే విధంగా బుడమేరు మళ్లింపు కాలువ పథకం తయారైందని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు. ఈ పరిమిత పరమా పథకం విజయవంతంగానే పని చేస్తున్నదనీ, కాని ఇటీవల బుడమేరులో వరద, పగటు వరదలుంటే చాలా పెద్దగా ఉంటున్నదనీ, మళ్లింపు కాలువ శక్తిని అధికం చేసేందుకు లేదా వరద ఉధృతాన్ని తగ్గించ గల రిజర్వాయర్లను నిర్మించేందుకు ప్రతి పాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనీ కూడా ఆయన తెల్పారు.

భూమి తనఖా బ్యాంకుల వడ్డీ రేటు పెంపుదల

తూర్పుగోదావరి జిల్లా తూర్పు ప్రాంతం బ్యాంకి ప్రతినిధుల సభ సూచనలు

(సుకీయ విలేకరి) రాజమండ్రి, మార్చి 26:

రాష్ట్రభూమి తనఖా బ్యాంకీవారు వడ్డీ రేటును పెంచడం ప్రాథమిక సహకార భూమి తనఖా బ్యాంకులకు ఆందోళన కలిగిస్తున్నదని ఇక్కడ జరిగిన పిఠాపురం, తుని, కాకినాడ, ప్రత్తిపాడు, రాజమండ్రి బ్యాంకుల అధ్యక్షులు, ప్రతినిధుల సమావేశంవల్ల తెలియవచ్చింది.

తమ ఆందోళనను కేంద్ర బ్యాంకి వారికి నివేదించి నికరమైన సూచనలు పొందడానికిగాను క్రియతులు సాగి సత్యనారాయణరాజు (పిఠాపురం), దాసరి సత్యనారాయణరావు (రాజమండ్రి), తోట సర్వారాయుడు (పెద్దాపురం) గార్లతో కూడిన ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

తూర్పు గోదావరి జిల్లా, ఉత్తరప్రాంతీయ భూమి తనఖా బ్యాంకీ ప్రతినిధుల సమావేశం ఈనెల 21 వ తేదీ పిఠాపురం, రాజమండ్రి బ్యాంకు కార్యాలయంలో, పిఠాపురం తాలూకా బ్యాంకు అధ్యక్షులైన శ్రీ సాగిరాజు సత్యనారాయణరాజు అధ్యక్షులను జరిగింది.

రాష్ట్ర భూమితనఖా కేంద్ర బ్యాంకు వారి 1—3—65 వ తేదీ సర్క్యులర్ ప్రకారం 1964 సెప్టెంబరు 16 నుంచీ జారీ అయిన భూమి తనఖా అప్పులపై సూటికి ఒక్క రూపాయి అదనం వడ్డీ వసూలు చేయాలి. రిజర్వు బ్యాంకు వడ్డీరేటు పెంచడంవల్ల యిలా వసూలు చేయా లన్నారు. కాని అలా ఆరునెలల వెనుకనుంచి వసూలు చేయుట భావ్యంకాదు. కనుక పై సర్క్యులర్ అందినది మొదలు పెచ్చురేటు వడ్డీ వసూలు చేయుటకు అనుమతించవలసిందిగా కేంద్ర బ్యాంకును కోరుతూ తీరు తీర్మానించారు.

గ్రామీణ డిబెంచర్లకుగాను మంజూరు చేయబడిన ప్రతి బుుణంమీద సూటికి 5 రూపాయలు వసూలు చేయాలని సహకారశాఖవారూ, కేంద్ర బ్యాంకువారు ఆదేశించారు. దీర్ఘకాలిక బుుణాల విషయంలో ఇలా చేయడానికి బ్యాంకుల నియమ నిబంధనావళిలో మార్పులు చేసుకోవాలని తీర్మానించారు.

—:o:—

శ్రీ నందా ప్రకటన

(2 వ పేజీ తరువాయి)

వచ్చినప్పటికీ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల విద్వేషంతో ఈ చర్య తీసుకొనలేదు.

ప్రజాస్వామ్యానికి పూర్తి విరుద్ధమైన కమ్యూనిజం ఎటువంటి రూపంలో వున్నా నష్టంచేయదు. కాని ఈ దేశంలో కమ్యూనిస్టుల పట్ల ఒక విధమైన వైఖరి అవలంబించబడుతున్నది. అయితే ఈ కమ్యూనిస్టులలో కొందరు, దేశానికి శత్రువులైన వారికి అనుకూలమైన విధంగా వ్యవహరించినందువల్ల ప్రజాస్వామ్యం ఆత్మరక్షణ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

"జాతీయ భద్రత సమస్య ఎదురయినప్పుడు, ఆ విషయంలో రాజీ వుండబోదు. సూటిగా అన్న సమస్యే లేదు"

అత్యవసర దేశీయాంగ సంస్థ శ్రేయస్సు ఎన్ని కలలో ఓట్ల లెక్కలను గురించి ప్రస్తావిస్తూ, కొన్ని సంవత్సరాలుగా కేరళ ప్రజలలో ఒకవర్గం మద్దతును కమ్యూనిస్టు పార్టీ పొందుతున్నప్పటికీ, 16 లక్షల మంది అసమర్థతను ఉపయోగించుకోవడమన్నట్లు 1965 ఎన్నికలలో వెల్లడయినదన్నారు.

ఎక్కడో ఒకటి, రెండు పట్లు తాక మొత్తం ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ పెక్కుమంది మద్దతునుకోల్పోయిందనీ, కమ్యూనిస్టుపార్టీలో ఒక వర్గానికి కొన్ని సీట్లు వచ్చినంత మాత్రాన ఓటర్లపై వారి ప్రభావాన్ని గురించి తప్పుడు అంచనాలు వేసుకొనకూడదని శ్రీ నందా అన్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీనుంచి అతివాద కమ్యూనిస్టులకు వచ్చిన పత్రంలోని కొన్ని విషయాలను శ్రీ నందా చదివి వినిపించారు. 1948 లో భారత సరిహద్దులో పోషిస్తున్న రాజ్యమేమీ లేనందువల్ల, అప్పుడు తెలంగాణా పోరాటం విఫలమయినదనీ ఈ పత్రంలో పేర్కొనబడింది.

శ్రీ భూపేష్ గుప్తా : ఇదంతా పాత కథ.

శ్రీ నందా : దీనిని ఇటీవలే ప్రచురించడం జరిగింది.

తెలంగాణా పోరాటం రోజులలో జరిగిన హత్యలు, ఇతర సంఘటనల వివరాలను గురించి శ్రీ నందా తెలియజేస్తున్నప్పుడు కాంగ్రెస్ సభ్యులు "సిగ్గు సిగ్గు" అని కేకలు వేశారు.

శ్రీ నందా తాను చదువుతున్న పత్రాన్ని సభముందు వుంచాలని శ్రీ భూపేష్‌గుప్తా కోరారు. శ్రీ నందా దీనికి సమాధానమిస్తూ తాను తదుపరి చేసుకున్న నోట్సునుంచే దీనిని చదువుతున్నానని వివరించారు.

దేశం తానువిడుర్కొంటున్న సమస్యలను గుర్తించగలదని తాను ఆశిస్తున్నానని, అత్యయిక పరిస్థితిని రద్దుచేసే ప్రశ్నలేదని శ్రీనందా చెప్పారు.

శ్రీ కందూభాయ్ దేశాయ్ (కాంగ్రెస్) మాట్లాడుతూ ఇంతటి సమాచారం ప్రభుత్వం వద్ద వుండగా, ముందుగానే ప్రభుత్వం చర్య తీసుకొని, అతివాద కమ్యూనిస్టు పార్టీని నిషేధించి వుండవలసిందన్నారు.

శ్రీ ఎ. బి. వాజపాయ్ (జనసంఘ) మాట్లాడుతూ దేశానికి శత్రువులయిన వారిపై ప్రభుత్వం సత్వరంగా చర్యలు తీసుకొని వుండవలసిందని చెప్పారు.

శ్రీ అబిద్ అలీ (కాంగ్రెస్) మాట్లాడుతూపెకింగ్‌అనుకూల కమ్యూనిస్టులపై చర్య తీసుకోవడంలో ప్రభుత్వం జాప్యం చేయడం పట్ల విమర్శించారు.

భారత—చైనా సరిహద్దు వివాదం విషయంలో అతివాద కమ్యూనిస్టుల వైఖరిని ప్రొఫెసర్ ముకర్‌జిహిరిలాల్ (సి.ఎస్.పి.)కూడా విమర్శించారు.

శ్రీ ఎం. కె. గుజ్రాల్ (కాంగ్రెస్) మాట్లాడుతూ పెకింగ్ అనుకూల కమ్యూనిస్టులు దేశానికి సవాలుగా పరిణమించారన్నారు.

శ్రీ ఎ. ఎస్. రాజగోపాల్

హైదరాబాదు, మార్చి 24 : ప్రముఖ చార్టర్డ్ అక్కౌంటెంట్ శ్రీ ఎ. ఎస్. రాజగోపాల్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

శ్రీ వి. నారాయణరావు ప్రణాళికాశాఖలో ఉపకార్యదర్శిగాను, శ్రీ ఎస్. లక్ష్మీప్రసాద్ డిప్యూటీ డైరెక్టర్ (ఖనిజ్యసేవలు) గాను బదిలీ తీసుకున్నారు.

* * దినఫలం * *

27-3-1965 శనివారం
[శ సం 1887 చైత్రమాసం 6]

మేషం
(అశ్వి, భర, కృ 1 పా)
వృత్తి వ్యాపారాల్లో మీరు అనవసరమైన సందేహాలకు గురికావడంవలన పొందవలసిన ప్రయోజనాన్ని పొందలేని పరిస్థితి యేర్పడుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రత్యాహకరంగా ఉంటాయి. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్నందున వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం :
(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)
విద్యుత్పటాలంటే ఈ దినం లాగ ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు యేర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సహకారంలో కూడిన వ్యవహారాలు కూడా లాభించవచ్చును. బంధు మిత్రులను కలుసుకొంటారు. వృత్తిరీత్యా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం :
(మృ 3, 4పా, ఆర్ద్ర, పునర్వ 1,2,3, 4)
ఇంటివారికు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే వ్యతిరేక పరిస్థితి యేర్పడడంవలన మానసికాందోళన కలుగుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో మనస్పర్థలు వస్తాయి. మీకు ఇష్టం లేకపోయినా యితరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. ఆర్ద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం
(పునర్వ 4 పా, పుష్య, ఆశ్లేష)
ప్రయత్నించిన ప్రతి పని విజయమయ్యేట్లు కన్పిస్తుంది. కాని మీరు పొందే ప్రయోజనం మీరు ఊహించినంతగా వుండకపోవచ్చును. వృత్తిలో అధిక వ్యయం జరుగుతుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. ఆలంకార వస్తువులు కొంటారు. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం :
(మఘ, పుబ్బ, ఉత్త 1 పా)
వ్యాపారంలో సాటివారితో వేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో కొత్త సమస్యలు తలయెత్తవచ్చును. ఉద్యోగంలో యితరులు చేసిన పొరబాటులకు కూడా మీరే బాధ్యత వహించవలసి వస్తుంది. మఘా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా ఉండడం మంచిది.

కన్య :
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు కొంచెం శ్రమ మీద నెర

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి నష్టాలు

శాసనసభలో ప్రతిపక్ష సభ్యుని విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25 : విద్యుచ్ఛక్తి, నీటి పారుదల పద్దులపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నల్లమలగిరి ప్రసాదరావు నిన్న శాసనసభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"కొత్తగూడెం థర్మల్ విద్యుత్ పథకానికి ఆర్థిక సహాయం చేసే విషయంలో ప్రపంచ బ్యాంకి "హిరణ్యాక్షవరాలు" ఇస్తున్నది. ఈ వ్యవహారంలో యంత్రాల ధర రామగుండంలోని అటే విధమైన ఉత్పాదక కేంద్రం ధరకంటె హెచ్చుగా ఉంది. 60 మెగావాట్ల శక్తివంతమైన ఒక ఉత్పాదక యంత్రాన్ని నెలకొల్పేందుకు కొత్తగూడెంలో, రామగుండం కంటె, కోటి రూపాయలు అవుతుంది.

అంతేగాక, కొత్తగూడెం కేంద్రానికి తమ స్వంత సాంకేతిక నిపుణులు ఉండాలని ప్రపంచ బ్యాంకు పట్టు బడుతోంది. సలహాదారుల రుసుము కింద మనం 50 లక్షల రూపాయల వరకు చెల్లించ వలసి ఉంటుంది. కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి సంబంధించిన అన్ని రకాల పనులు చేపట్టేందుకు మన ఇంజనీర్లకే శిక్షణ గరపాలని అర్థిస్తున్నాను.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి ఏటా పెద్ద నష్టాలు వస్తున్నందుకు శ్రీ ప్రసాదరావు విమర్శించారు. విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడుగా ఒక రాజకీయ నేతను నియమించినందుకు ఆయన గర్హించారు. చీఫ్ ఇంజనీర్ హోదా గల ఒక సాంకేతిక నిపుణుని ఆ పదవికి నియమించాలని కోరారు. సాధ్యమయితే ఆ మండలిని ప్రభుత్వ శాఖగా నిర్వహించాలని కోరారు.

"నాగార్జునసాగర్ ఎడమ కాల్వను మరో 30 మైళ్లు, అంటే 140వ మైలు వరకు పొడిగించాలని, ఇందుకు రెండు కోట్ల రూపాయలు ఎక్కువ ఖర్చు కాగలదని, అందువల్ల లక్ష ఎకరాలకు లాభదాయకం కాగలదని శ్రీ ప్రసాదరావు వివరించారు. గోదావరి బరాజు, గోదావరిపై రోడ్డు— రైలు వంతెన నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

రాష్ట్రం కోర్కెలకు కేంద్రం సమ్మతించేటట్లు చేసేందుకు గాను అఖిల పక్షం ఆందోళన జరపాలని శ్రీ ప్రసాదరావు సూచించారు.

లక్ష్మణదాసు ప్రసంగం

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, అవిభక్త మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు వలెనే విద్యుచ్ఛక్తిలో వెనుకబడి ఉన్నామన్నారు. వంశధార ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం చేస్తున్నందుకు ఆయన విమర్శించారు. చిన్న నీటిపారుదల ప్రాజెక్టు నిర్మాణానికి ఎక్కువ పొమ్ము పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని శ్రీ లక్ష్మణదాసు ప్రశంసిస్తూ, శ్రీకాకుళం జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో ఏండ్ల తరబడిగా చెరువులు మరమ్మతు లేకుండా ఉన్నాయని చెప్పారు.

మెట్ట ప్రాంతాలలో ప్రభుత్వం గొట్టపు బావులు నిర్మించాలని శ్రీ లక్ష్మణదాసు సూచించారు. ఆ విధంగా రైతులకు నీరు సరఫరా చేసి, నీటి తీరువా వసూలు చేయాలని సూచించారు.

శ్రీమతి రెడ్డి రత్నమ్మ (కాంగ్రెసు) మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని కోరారు.

శ్రీ రామచంద్రరావు దేశపాండే(స్వతంత్ర) మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి అభివృద్ధికి కేంద్రం సహకారం ప్రతి జిల్లాకు ప్రభుత్వం సహకార సంఘాలను ఏర్పాటు చేసిందా అని అడిగారు.

శ్రీ రంగదాసు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, పెక్కు సంవత్సరాలుగా మరమ్మతులు లేకుండా ఉన్న పండలాది చెరువులను మరమ్మతు చేయించే విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల నిరాశ వెలిబుచ్చారు.

విజయవాడలో వరదకట

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, విజయవాడలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కృష్ణాజిల్లా వరద కట్టను, పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాల రక్షణను దృష్టిగా, మరో రెండు ఫర్లాంగులు విస్తరించి చేయాలని సూచించారు. ఇంద్రకీలాద్రి సొరంగం లోయను సత్వరమే పూర్తి చేయించాలని కోరారు.

శ్రీ సైదయ్య (కాంగ్రెసు) మాట్లాడుతూ, నీటి పారుదల విద్యుచ్ఛక్తి పథకాలు చేపట్టడంలో జాప్యం జరుగుతున్నందుకు మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకా ప్రజలు పడుతున్న బాధలను వివరించారు.

శ్రీ పి. అంజయ్యరెడ్డి (కాంగ్రెసు) మాట్లాడుతూ, క్షామ ప్రాంతాలలో బావుల నుంచి నీరు తీసుకోడానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేసినప్పుడు మాత్రమే, లబ్ధిపొందేటట్లు చేసి క్షామాన్ని నిర్మూలించడానికి సాధ్యపడగలదన్నారు. మూడు, నాలుగేళ్ల నాడు మంజూరయిన పెక్కు విద్యుత్ పథకాలు అమలు జరగకుండా ఉన్నాయని శ్రీ అంజయ్య రెడ్డి ఆరోపించారు.

సభ రేపటికి వాయిదా పడింది.

———o:o———

హైదరాబాద్, మార్చి 21 : శ్రీ డి. వెంకటస్వాబయ్యగారు నెల్లూరు జిల్లాలో ఫౌజదారు తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

'సభ్యుల ప్రకటనలు నైతం తప్పుకావచ్చు'

శాసనసభలో సభాపతి వ్యాఖ్య

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24—మంత్రివర్గ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యపై వచ్చిన హక్కుల తీర్మానంపై శాసనసభ సభాపతి శ్రీ టి.వి. సుబ్బారెడ్డి నేడు తీర్పును ప్రకటించిన తర్వాత కమ్యూనిస్టు సభ్యుడు శ్రీపూల సుబ్బయ్య కర్నూలు జిల్లాలోని ఒక గ్రామంలో జరిగిన కాల్పులపై ప్రతిపాదించిన సావధాన తీర్మానం చర్చకు వచ్చింది.

అయితే సభాపతి అంతకుముందే యిచ్చిన తీర్పు దృష్ట్యా సభ్యుడు ఇరకాటంలో పడవలసి వచ్చింది.

పోలీసు కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడని శ్రీ సుబ్బయ్య తన తీర్మానంలో పేర్కొన్నారు. అయితే ఇది వాస్తవమేనా అని సభాపతి ప్రశ్నించగా ఒక వ్యక్తి మృతి చెందిన విషయం అప్పటి తర్వాత తనకు తెలిసినదని, పత్రికల లోని వార్త ఆధారంగా తాను తీర్మానాన్ని ప్రతిపాదించానని శ్రీ సుబ్బయ్య అంగీకరించారు. పొరబాటున ఉద్దేశ పూర్వకంగా తప్పు సమాచార మిచ్చినప్పటికి అది సభా హక్కులకు భంగకరం కాదని సభాపతి అందరకు ముందే తీర్పు యిచ్చి వున్నారు. తన తీర్పు దృష్ట్యా ఇలాంటి పరిస్థితి రాకుండా చేయడమే తన ఉద్దేశ్యమని సభాపతి ఈ సందర్భంగా ప్రతిపక్షాల వారికి తెలియజేశారు.

పత్రికా వార్త ఆధారంగా లేదా తనకు ఇతరత్రా అందిన సమాచారం ప్రాతిపదికగా సభ్యుడు తీర్మానాన్ని ప్రతిపాదించడం సాధ్యమేనని, ఆ వార్త నిజమైనది కావచ్చునని, కాకపోవచ్చునని, అందువల్ల ఇలా పొరబాటుగా చేసే ప్రతి ప్రకటనను సభా హక్కుల ఉల్లంఘన చర్యగా పరిగణిస్తే, సభా హక్కులకు భంగం కలుగని రోజంటూ వుండనే వుండదని శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

దానిపై ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి లేచి ఇలాంటి పొరబాటు ప్రకటనలు జరిగినప్పుడు మంత్రులు సభ్యులపై కూడా సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించడానికి తాను అంగీకరిస్తున్నానన్నారు.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ మాట్లాడుతూ తనకు లభ్యమైన సమాచారం ప్రాతిపదికగా సభ్యుడు చేసిన ప్రకటనకు, సభవారిని తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో ఒక మంత్రి చేసిన ప్రకటనకు మధ్య సభాపతి తేడాను చూపించాలని చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, సభ్యుడు చేసిన ప్రకటన ఉద్దేశ పూర్వకమైనది కాదు కనుక, తప్పు ప్రకటనకంటే అది మెరుగేనని అన్నారు. మంత్రులను సభ్యులను సభాపతి ఒకే విధంగా పరిగణించరాదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కోరారు.

ఏప్రిల్ 1నుంచి పత్రికలలో ప్రకటనల నిలుపుదల

బొంబాయి, మార్చి 25 : ప్రకటనల వ్యయానికి సంబంధించి, ఆదాయం పన్ను నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ విషయం కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరించే వరకు, ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి వార్తా పత్రికలకు, ఇతర ప్రచార సాధనాలకు ప్రకటనలు ఇవ్వడం నిలుపుదల చేయవలసిందని, భారత ప్రకటన కర్తల సంఘం తమ సభ్యులకు సలహా ఇచ్చినది.

ఆ సంఘం ప్రతినిధి ఒకరు నేడిక్కడ మాట్లాడుతూ నిన్న జరిగిన అత్యవసర సమావేశంలో కార్యవర్గం ఈ మేరకు నిర్ణయం గైకొన్నట్లు తెల్పారు. ఆదాయం పన్ను చట్టం కింద అనుమతించే వ్యయానికి కొత్త పరిమితి, షరతులు విధిస్తూ నిబంధనలు సవరించడం పట్ల తమ సంఘం ఆందోళన చెందుతున్నట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు. ఆ నిబంధనలలో ప్రకటనల వ్యయానికి సంబంధించినవి కూడా ఉన్నాయి.

వార్తా పత్రికలకు, సినీమాలకు తదితర ప్రచార సాధనాలకు ప్రకటనలు నిలుపుదల చేయవలసిందిగా ఆ సంఘం సలహా ఇచ్చినది. అవసరమైన వివరణ పొందేందుకు తమ సంఘం ప్రతినిధులు త్వరలో ఢిల్లీ వెడుతున్నట్లు ఆ ప్రతినిధి తెల్పారు.

"కేరళలో మళ్ళీ ఎన్నికలు జరపాలి"

సంజీవరెడ్డి సూచన

త్రివేండ్రం, మార్చి 25 : కేరళలో రాష్ట్రపతి పాలన విధించి, నూతన శాసన సభను రద్దు చేస్తూ చేసిన ప్రకటనను రద్దు చేయాలని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేటి సాయంత్రం భక్కడి మాట్లాడుతూ కోరారు.

మరల సార్వత్రిక ఎన్నికలు జరగాలని కోరుతున్నారా అని అడగగా అది ప్రజాస్వామ్య పద్ధతి అని శ్రీ నంబూద్రిపాద్ తెల్పారు.

రాష్ట్రపతి పాలన ఉత్తర్వు రద్దు చేయాలని తాము ప్రస్తుతం కోరుతున్నామన్నారు.

ఆంధ్రపై కేంద్రం అలక్ష్యం

ఎ. సి. విమర్శ

(1 వ పేజీ తరువాయి)

కోటి రూపాయలవరకు తేడా వున్నమాట నాస్తవం. ఇది తప్పనిసరి. ఈ రెండు పథకాల నుండి 1966 అక్టోబర్ నాటికి విద్యుచ్ఛక్తి లభిస్తుందని ఆశిస్తున్నాను."

తరువాత అంతర్రాష్ట్ర వివాదాలపై శ్రీశైలం దిగువ నీటిలు వంటి ప్రధానమయిన విద్యుచ్ఛక్తి పథకాల అమలు ఆలస్యమయిందని మంత్రి అన్నారు. దీనికి కారణం కేంద్రం ఆంధ్రపై శీతకన్ను వేయటమే. ఉదాహరణకు మద్రాసులో ఎన్నోర్‌వద్ద విద్యుత్కేంద్రం నెలకొల్పాలని ఒక సంవత్సరం క్రింద మాత్రమే ఆలోచన వచ్చింది. అప్పుడే పనిగూడ ప్రారంభించారు. కాని యిక్కడ ఆంధ్రలో డా. ధర్మతేజా రామగుండంవద్ద విద్యుత్కేంద్రం నెలకొల్పి యిస్తామని దాదాపు రెండు సంవత్సరాల పూర్వం ముందుకువస్తే ఈనాటికి ఒప్పందాలపై సంతకాలు జరగటం సాధ్యం కాలేదు. మద్రాసు ఎథకానికి ఎలాగే ఆంధ్ర పథకాలు కూడ కేంద్రం విదేశీ నిధుల నుండి ఆర్థిక సహాయం ఏర్పాటు చేస్తుంది. కాని విచిత్ర మేమంటే మద్రాసు పథకాలకు కేటాయించినప్పుడు అందుకు సంబంధించిన విదేశీ నిధులు పుష్కలంగా వుంటాయి. మన విషయం వచ్చేసరికి మనకు కేటాయించిన విదేశీ నిధులు పూర్తిగా ఖర్చయివుంటాయి. ఇదంతా కేంద్రం తెలిసే చేస్తున్నదని అనుకోవలసి వస్తోంది. ఇందుకు వారు సిద్ధంగా వున్నారు. ఉదాహరణకు దిగువ సీలేరు పథకానికి సోవియట్ రష్యా సహాయం లభిస్తుందన్నారు. వారి యింజనీర్లు వచ్చి స్థలాన్ని పరీక్ష చేసి అద్భుతంగా వుంది, వెంటనే ప్రాజెక్టు నిర్మించాలని అన్నారు. పరిచూస్తే మనకు యిచ్చిన రష్యా సహాయం రాణిజ్య పరమయినదిగా తేలింది. అందులో డబ్బంతా ఖర్చయిపోయిందని కూడ తెలియజేశారు. ఇదంతా ఏమిటి ? తాను లండ్రు డయినందుచేత, కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావు ఆంధ్రకు న్యాయం చేస్తే ఎక్కడ స్వరాష్ట్రానికి పక్షపాతం చూపారనే నింద ఎస్తుందేమో అనే కారణంవల్లనేమో మనకు న్యాయంగా రావలసింది రావటంలేదు. అందువల్ల యీ విషయం అసెంబ్లీలో చర్చించి ఒక తీర్మానం రూపంలో కేంద్రానికి పంపే విషయం ముఖ్యమంత్రి ఆలోచిస్తారని నా నమ్మకం."

"మద్రాసు రాష్ట్రంలో నైవేలీవద్ద కేంద్రం ప్రభుత్వరంగంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మించారు. ఇప్పుడు దాని నుండి 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది. కాని మనకు ఒక్క మెగావాట్టు కూడ రావటంలేదు. ఇది చాల అన్యాయం. అంతా మద్రాసుదే పాలోంది. అంతేగాదు. మద్రాసువారు యీ ప్రాజెక్టు నుండి లభించే విద్యుచ్ఛక్తిని వేరులో మాత్రమే బాగా వాడుకొంటున్నారు. పర్వాలు వచ్చి జంపిద్యుత్ ఉత్పత్తి ప్రారంభమయ్యేటప్పటికి మనకు మొత్తం 500 మెగావాట్లు అక్కరలేదని తాత్సారం చేస్తున్నారు. కాని మనకు మాత్రం యివ్వటం లేదు. ఇది మొత్తం జాతికి నష్టమైన విధానం కాదా ? అని ప్రశ్నిస్తున్నాను. నైవేలి ప్రాజెక్టు కేంద్రరంగంలో దక్షిణాది సెలవ్వబడినది కనుక దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికనుబట్టి ఆంధ్రప్రదేశ్‌కు కోటా యివ్వటం న్యాయం. ఈ విషయంపై మేము కేంద్రానికి తెలియజేశాము. అయితే జవాబు యింకా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యీ విషయంలో శక్తివంతమ లేకుండా కృషిచేస్తుంది."

గ్రామీణ విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో సభలో విమర్శలు ప్రస్తావించి తృతీయ ప్రణాళికలో 9 కోట్ల రూపాయల ఖర్చుతో 900 గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని అదిలో అనుకొన్నామనీ అయితే 14 కోట్లు ఖర్చు చేసి 1800 గ్రామాలకు విద్యుచ్ఛక్తి పథకాలు అమలు జరిపామని మంత్రి వివరించారు. ఎంత చేసినా పరిస్థితి సంతృప్తికరంగా లేదనే మాట నిజమేననీ యిందుకు కారణం యీ రాష్ట్రం వెనుకబడి వుండటమే కారణమని శ్రీ ఎ. సి. అన్నారు. వచ్చే సంవత్సరం గ్రామీణ విద్యుత్ పథకాలకు కేటాయించిన మొత్తాలలో నూటికి 90 వంతులు శాసనసభలో యిచ్చిన సూచనల నమనరించి అమలుజరపటానికి తాము సిద్ధమేనని ఆయన అన్నారు. ఆ పదిశాతంకూడ ప్రభుత్వమే ఎందుకు నిర్ణయించదలుచుకొన్నదంటే, ఏవైనా మరీ వెనుకబడిన ప్రాంతాలు విస్మరింపబడితే అక్కడ ఖర్చుపెట్టడానికి మాత్రమేనని ఆయన అన్నారు. అంతేకాని మంత్రుల వూళ్ళకు విద్యుచ్ఛక్తి తీసుకుపోవటానికి కాదనీ, మంత్రుల వూళ్ళకు యిదివరకే విద్యుచ్ఛక్తి వచ్చేసిందనీ ఆయన చమత్కరించారు.

విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడిగా ఒక కాంగ్రెసువాదిని నియమించారనే విమర్శకు మంత్రి సమాధానం చెబుతూ, ఆయన కాంగ్రెసు నాయకుడుకనుక ఆ పదవికి నియమించలేదనీ, నాలుగైదేళ్ళు పి. డబ్ల్యు. డి. మంత్రిగా చాల అనుభవం వున్నవ్యక్తి అయినందువలననే నియమించటం జరిగిందనీ సమర్థించారు.

అటుపిమ్మట శ్రీ సుబ్బారెడ్డి నీటి పారుదలకు సంబంధించిన పథకాలనుగురించి ప్రస్తావిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు మొదటిదశ యింకా పూర్తికాలేదనీ అందువల్ల రెండవదశ విషయం యిప్పుడే ఆదుర్దాపడవలసిన అవసరం లేదనీ అన్నారు. నాగార్జునసాగర్‌వద్ద వంతెన కొట్టుకుపోవటం విషయం శ్రీ వెంకట్రామన్ అధ్యక్షతను ఒక సంఘం దర్యాప్తు చేస్తున్నదని యింకా రెండు మూడు నెలలకు గాని వారి నివేదిక రాదనీ అన్నారు. అయితే శ్రీ వెంకట్రామన్ తమతో మాట్లాడిన దానిని బట్టి కొట్టుకుపోయిన వంతెనను మరమత్తు చేయటం సాధ్యంకాదనీ మరొక వంతెన నిర్మించాలని చెప్పినట్లు మంత్రి చెప్పారు. తాత్కాలికమైన వంతెనను నిర్మించాలంటే 28 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందనీ శాశ్వత వంతెన అయినప్పుడు ఖర్చు అధికంగా వుంటుందనీ అన్నారు. తమ అభిప్రాయంతో అక్కడ శాశ్వతమైన వంతెన నిర్మాణమే ఉచితమని ఆయన అన్నారు.

1966 జూన్‌నాటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి 5.79 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయటానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామనీ వంతెన కొట్టుకుపోయినందున పని కుంటుపడలేదనీ సీమెంటు కొరత మాత్రం కొంత ప్రతిబంధకంగా వుందనీ ఆయన అన్నారు. సీమెంటుకొరత వలన అక్కడ అమాముమ్య ఒకరోజు పని నిలుపు చేయవలసి వచ్చింది. సీమెంటుకు జరగలంలో తగినంగా సరఫరా చేయడంలేదు గనుక సరఫరా చేయడంలేదు.

గోడ కూలి ఇరువురి మరణం

మద్రాసు, మార్చి 25—ఉత్తర మద్రాసులో ఒక గోడ కూలి పోయిన కారణంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.

వారు ఒక స్కూలు భవనాన్ని పడగొడుతున్నారు. ఆ సమయంలో ఒక గోడ కూలి పడడంవల్ల పై దుర్ఘటన జరిగింది.

గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు.

వియత్నాంపై చర్చకు జాన్సన్ సంసిద్ధత

అయితే కమ్యూనిస్టు దురాక్రమణకు ముందుగా స్వస్తి చెప్పాలని షరతు

వాషింగ్టన్ మార్చి 26 : గౌరవప్రదమైన శాంతి సాధన మార్గం పైన పరోక్షంగానయినా సరే, ఆసక్తి కలిగి వున్నట్లయితే వియత్నాం యుద్ధ పరిణామాలను గురించి చర్చకు ఎవరినైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా కలుసుకోడానికి తాను సిద్ధంగా వున్నట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న ప్రకటించారు.

అయితే వియత్నాం యుద్ధపరిణామాలు పరిష్కార మార్గం సూచించటానికి అది కమ్యూనిస్టుల దురాక్రమణకు స్వస్తి జరిగి ప్రతిపక్షానికి వుండాలని అయన చెబుతూ, 1954 జనీవా ఒప్పందం సూత్రంగా తరిగి అమలు జరపడంకంటే అమెరికా కోరేది ఏమీ లేదన్నారు.

అమెరికా సంతకముండలి జనీవాలో విడుదలయ్యాక జాన్సన్ చేసిన ఈ ప్రకటన తర్వాత బహిరంగంగా విడుదల చేయబడింది.

వియత్నాంలో యుద్ధానికి రష్యన్ సంబంధం సంబంధమని వియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జెడ్నోర్ ప్రకటించిన తర్వాత, తాను కూడా వియట్నాం సంబంధమని కమ్యూనిస్టు చైనా పేరిట ఇప్పుడు 24 గంటలలో జాన్సన్ పై ప్రకటన చేశారు.

చైనా, వియట్నాం తాము తోడ్పాటు చేయకపోవటం వలన జెనీవా ఒప్పందాలకు వియట్నాంలో నిలకడ లేదని ఆరోపించారు.

అమెరికా సంతకముండలి జనీవాలో విడుదలయ్యాక వియత్నాంలో యుద్ధం ఉధృతమయ్యేటట్లు జాన్సన్ చేసిన ఈ ప్రకటన తర్వాత బహిరంగంగా విడుదల చేయబడింది.

వియత్నాంలో యుద్ధానికి రష్యన్ సంబంధం సంబంధమని వియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జెడ్నోర్ ప్రకటించిన తర్వాత, తాను కూడా వియట్నాం సంబంధమని కమ్యూనిస్టు చైనా పేరిట ఇప్పుడు 24 గంటలలో జాన్సన్ పై ప్రకటన చేశారు.

చైనా, వియట్నాం తాము తోడ్పాటు చేయకపోవటం వలన జెనీవా ఒప్పందాలకు వియట్నాంలో నిలకడ లేదని ఆరోపించారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న పత్రికల వారితో మాట్లాడుతూ, కొరియా యుద్ధ సమయంలో చైనా ముందు తెలిపిన తర్వాత యుద్ధవిరమణలో వియట్నాంను సంప్రదించడంద్వారా జోక్యం చేసుకున్నదనీ, అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి సామ్యం లేదనీ, కొత్త ప్రయోగం ఏమీ సంభవించినట్లు తాను భావించడం లేదని చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ మంత్రివర్గ సమావేశంలో ప్రకటన చేస్తూ, వియత్నాం పరిస్థితి గురించి సమగ్రంగా, క్షుణ్ణంగా పరిశీలించడం అవసరమన్నారు.

దురాక్రమణ, దౌర్జన్యం అదుపులోకి వచ్చేంతవరకూ దక్షిణ వియత్నాంకు సహాయం చేయాలన్న అమెరికా విధానం కొనసాగుతుందని ఆయన అన్నారు.

బస్ మీద వెళ్లడం లలితకు చాలా సరదా

స్కూలుకి వెళ్లే లలిత బస్‌మీద వెళ్ళినప్పుడల్లా ఆనందిస్తుంది. ఇండియన్ ఆయిల్ వాళ్లకి చేస్తూన్నది మరియు ఈ దేశీయ సంస్థ, వారు పెరిగి భారత పౌరులైనప్పుడు, వారి జీవితాలలో ప్రాముఖ్యమైన పాత్రను వహించునని, ఆమెకు, ఆమెలాంటి పిల్లలకు తెలియదు.

ఈ మధ్య తన అధికారములోకి వచ్చిన పబ్లిక్ సెక్టర్ రిఫైనరీలే గాకుండా, ఇండియన్ ఆయిల్ పరిశ్రమలకు అత్యంత ఆవశ్యకమైన అన్ని విధములైన పెట్రోలియమ్ ఉత్పత్తులను విక్రయించును. కేవలము ట్రాన్స్‌పోర్ట్ విభాగానికే, ఇండియన్ ఆయిల్ భారతదేశములోని అన్ని పెద్ద ట్రాన్స్‌పోర్ట్ సంస్థలకు వాటికి కావలసిన ఫ్యూయల్ మరియు లూబ్రికెంట్‌లను సరఫరా చేయుచున్నది.

INDIANOIL

ఇండియన్ ఆయిల్

ఆర్థిక ఉన్నతికి దేశముయొక్క ట్రస్ట్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్



** ఆకాశవాణి **

ఆదివారం; మార్చి 28:

హైదరాబాద్ ఎ

405.4 మీ

ఉ : 6. 30 కార్యక్రమ వివరణ 6. 45 భక్తిరంజని 6. 55 సుప్రభాతం 7. 15 సంకీర్తనం 7. 30 అమరవాణి 8. 15 లలిత సంగీతం 8. 30 మరాఠీ శ్రోతలకు 9. 00 బచ్చాం కేలియే 9. 30 కన్నడ శ్రోతలకు.

మ : 12. 30 చిత్రజగత్ 1. 00 రంగవల్లి 1. 40 హిం. వా 2. 00 ప్రత్యేక్ సుగం సంగీత్ 2. 10 ఉ. వా 2. 20 బాలనినోదం 3. 00 రెండు నాటికలు.

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 బి వెలె 7. 15 బి వెలె 7. 30 నగరవాణి 8. 15 చిత్రసీమ 9. 15 ఉ. వా 9. 30 సారంగీవాదన 10. 35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

కడు : 265.5 మీ
విశాఖపట్నం : 322.6 మీ
సా : 6.00 నుంచి రా : 9.30 వరకు.

ఉ : 6. 30 ఎ వెలె 7. 30 వీణ 8. 00 ఎ వెలె 8. 30 క్లారినెట్.

మ : 12. 30 ఎ వెలె 2. 10 ఎస్. ఎల్. వసంతకుమారి 2. 20 ఎ వెలె

సా : 6. 00 ఎ వెలె 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 వాద్యగోష్ఠి 8. 45 మధురమురళి అయ్యర్ 9. 30 సంగీతాస్వాదం 10. 35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ

ఉ : 6. 30 ప్రసార వేళలు 6. 45 భక్తిరంజని 7. 15 సంగీత శిక్షణ 7. 30 అమరవాణి 8. 15 ప్రాంజల. 8. 30 పాలబెల్లి.

మ : 12. 30 వయోలిన్ 1. 40 హిం. వా 3. 00 రెండు నాటికలు

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 ఫిల్మ్ సంగీతం 8. 15 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 9. 30 వాద్య పరిచయం 9. 45 లలిత సంగీతం 10. 00 వయోలిన్ 10. 35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ

ఉ : 6. 45 మంగళగానం 6. 55 అరుల్‌వాక్కు 7. 15 త. వా 7. 30 చిత్రగానం 8. 15 టి. కె. రామస్వామి.

మ : 12. 30 కీర్తనమాలా 1. 30 గానమంజరి 1. 40 హిం. వా 1. 50 గీతమంజరి 2. 00 త. వా 2. 10 పెట్టిపై 3. 00 గోల

సా : 5. 30 సరస్వతి శ్రీనివాస్ 6. 05 ప్రసంగాలు సెయిలింగ్ 6. 20 గ్రామస్థులకు 7. 15 త. వా 7. 30 వీణ 9. 00 టి. కైదూ 9. 45 సంగీత పురం 10. 30 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

ఉ : 6. 45 ఎ వెలె 7. 15 సంగీత సుమంజరి 7. 30 వీణ 8. 15 ఎ వెలె

మ : 10. 45 ఆలనిదువు 1. 00 వాద్యగోష్ఠి 1. 40 గీతమంజరి 2. 00 సుమధురగీతం

సా : 5. 30 పాశ్చాత్య సంగీతం 6. 05 ఎ వెలె 6. 20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6. 35 సరస్వతి శ్రీనివాస్ 7. 15 క్లారినెట్ 7. 45 సదాశివ్ (తమిళం) 9. 30 పాశ్చాత్య సంగీతం 10. 35 ప్రసార సమాప్తి.

—o:o—

కమ్యూనిస్టు డిటెన్యూ రిట్ దరఖాస్తు

కోర్టుకు హాజరుపరచవలసిందిగా ఆంధ్ర హైకోర్టు ఆదేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 26 : భారత రక్షణ నియంత్రణ క్రింద అరెస్టయిన అతివాద కమ్యూనిస్టు శ్రీ ఎం. శ్రీనివాసరావును మార్చి 31వ తేదీన న్యాయస్థానంలో హాజరు పర్చాలని న్యాయమూర్తులు పి. ఎ. అయ్యర్, మహమ్మద్ మీర్జాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు ఆదేశించింది.

డిటెన్యూ తాలూకు చేసుకొన్న హెబియస్ కార్పస్ రిట్ దరఖాస్తుపై ఈ ఆదేశాన్ని ఇవ్వడం జరిగింది. కేసును నిర్ణయించడం అవ్యాయమని డిటెన్యూ నివేదించారు.

దరఖాస్తుపై తుది వివరణను మార్చి 31వ తేదీకి నిర్ణయిస్తారు.

దరఖాస్తుదారుని తరఫున న్యాయవాదిగా శ్రీ పి. ఎ. చౌదరి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్‌కు బదులుగా ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి హాజరయ్యారు.

—o:o—

శ్రీయురులు సుంకర మునలయ్య, ఎ. శ్రీరామరాజు, సాల వెంకట్రావు, మహమ్మద్ మహబూబ్ అలీఖాన్, చిన్నం వెంకన్న విద్యార్థి కుమారి మేరీ మోజెస్ (తిమురం) గారలను వరిగిన గోదావరి జిల్లాలో మూడవ తరగతి మేజిస్ట్రేటులుగా నియమించారు.



సురుమాంగం మధ్యన్నం సమీపంగల సమీపంలో ఇటీవల ఢీ గుర్తుతెలియని లారీ రోడ్డుమీద ఢీకొన్నదని లారీ డ్రైవర్ ప్రయత్నం చేస్తున్న సమయంలో, (ఇంటిలో స్త్రీలు-పిల్లలు ఉన్నారు.) తీవ్రంగా గాయాలు తగిలాయి

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 26: కె. జయ సుకుశరం అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1. తల్లి బొప్పాయి	60—66
2. పచ్చి బొప్పాయి	
3. పచ్చి బొప్పాయి	58—59
4. నువ్వు	100—116
5. కందులు	76—80
6. ఎర్ర కందులు (పప్పు)	69—70
7. పెసలు	75—80
8. మినుములు	60—62
9. అలసెలు	
10. శనగలు	92-95.25
11. ఉలవలు	40—50.50
12. వేరుశెనగ	40—60
13. పిల్లి	150—200
14. చింతపండు	115—140
15. ఉల్లిగడ్డ	11—16.25
16. గోధుమలు	90—106
17. ఎర్ర గోధుమలు	85—88
18. మక్క గోధుమలు	81—83
19. కుసుమలు	63—64
20. నువ్వులు	140—175
21. ఇలాలిపలుకు చిన్నది	80—98
22. ఇలాలి పలుకు పెద్దది	128—130
23. ఆముదాలు	74—75
24. పత్తి గింజలు	45—48
25. మంచి నూనె	22—25
26. పెద కందిపప్పు	104—108
27. చిన్న కంది పప్పు	95—97
28. మినపప్పు	82—88
29. పెసర పప్పు	105—109
30. శనగ పప్పు	115—118
31. సిరిశనగ పప్పు	88-94
32. లంక పప్పు	
33. ధనియాలు	145—160
34. ఇలాలికాయ	85—90

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 26: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు. 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 274
2. వెండి 10 గ్రాములు రు. 2—80

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 26 :

వెండి కిలోగ్రాం	రు. 285—00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.88

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెడీ రు. 223—00

వేరుశనగకాయలు

బోల్డు	80 కిలోగ్రాములు
సుపీరియర్ కోకై పటాణి	రు. 93—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువత్తూరు	రు. 190—00

కృష్ణాజిల్లాలో దాళ్వాసాగుకు స్వల్పంగా ఎరువుల సప్లయి

జిల్లా పరిషత్తు అధ్యక్షుని వెల్లడి

విజయవాడ, మార్చి 26—కృష్ణా జిల్లాలో ఈ సంవత్సరం రెండు సంయుక్తగానుల 29వేల టన్నుల ఎరువులు కోరగా 15 వేల టన్నులు ప్రభుత్వం సరఫరా చేసింది. అందులో ఎనిమిది వేల టన్నులు మాత్రమే రైతులకు అందించగలిగారు.

కృష్ణా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరమ్మగారు ఇక్కడ కృష్ణా జిల్లా పీటీ సెలవులు — సర్పంచులతో జరిగిన సహకార మార్కెటింగ్ సొసైటీ వివిధ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ ఈ సంగతి చెప్పి ఉదహరించారు. సొసైటీలు రైతులకు సంబంధం లేకుండా ఉత్పత్తి దారులను సహకరించి కృషి చేయాలని కోరారు. ఇక్కడ పేర్కొనిన సొసైటీకి శ్రీ చెన్నాని నాగభూషణంగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వై. సూర్యనారాయణరావు దీనిని రిజిస్టరు చేశారు. 1962 లో దీని స్థానికుడు శ్రీ చెన్నాని నాగభూషణంగారు కృషి చేశారు. ఈ సంఘం కింద బిల్లలో 15 వేల ఎకరాలలో సుమారు 20వేల కిమ్మతుగలపత్తి సంపిస్తున్నారు. బిల్లలో పత్తి పండు పండించడాన్ని ప్రోత్సహించిన వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ డి. విశ్వనాథ రెడ్డిగారికి శ్రీ నాగభూషణం గారు కృతజ్ఞత తెలియజేశారు. పత్తి పండు అధికారి శ్రీ పి. సుబ్బారావు (గుంటూరు) శ్రీ వల్లభనేని రామబ్రహ్మం, శ్రీ పిడికిటి మాధవరావుగార్లు ప్రసంగించారు. శ్రీ తమ్మా కోటిరెడ్డి అభివందనాలు చెప్పారు.

ఈ సొసైటీకి కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. శ్రీయురులు చలసాని నాగభూషణాన్ని (అధ్యక్షులు), తమ్మా కోటిరెడ్డి (ఉపాధ్యక్షులు) వల్లభనేని రామబ్రహ్మం (కోశాధికారి), కంటంచేని అచ్యుతరామయ్య, శ్రీ వేములపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ పిడికిటి మాధవరావు, శ్రీ వెల్లంకి రాజారావు, శ్రీ గొంది రామబ్రహ్మం, శ్రీ కొడాలి మల్లికార్జునరావు, శ్రీ యలమంచిలి వెంకట్రాధ, శ్రీ చల్లగుర్ల నాగేశ్వరరావు (డైరెక్టర్లు (గార్లు),

పొన్నూరు ప్రాంతం ఎరువుల గిడంగులకు సీళ్ళు

పొన్నూరు, మార్చి 25—రైతులకులమ్మే నియం పల్చేటు ఎరువుల సరఫరాలు చేసే వ్యవసాయ శాఖ గిడ్డంగులు అన్నింటికి జిల్లా వ్యవసాయ శాఖాధికారి గత రాత్రి సీళ్లు వేసినట్టు తెలుస్తున్నది. ఎరువుల బస్తాలలో ఉప్పు బస్తాలు కానవచ్చిన ఫలితం ఇది అంటు

కొబ్బరి నూనె

క్వీలన్ ఎం. ఎస్.	రు. 60—75
ఆరోస్	రు. 60—25
రాజా	రు. 60—25

వేరుశెనగ పిండి

(72) కిలోగ్రాములు బస్తా రు. 36·00

క్రీడారంగం

ఫుట్ బాల్ పోటీలో ఆంధ్ర విజయం

త్రిచినాపల్లి, మార్చి 26 : నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ జట్టు పాడిచేరి అథ్లెటిక్ స్పోర్ట్స్ క్లబ్‌ను 2—0 గోలుల తేడాతో వోడించి చాకోలా మెమోరియల్ గోల్డ్ కప్ టోర్నమెంట్ రెండవ రౌండ్ పోటీలకు అర్హత సంపాదించుకున్నది.

ఆంధ్రజట్టులోని ఇన్‌సైడ్ లెఫ్ట్ జల్‌ఫిక్కర్ ఆట ద్వితీయార్థంలో ఈ రెండు గోలులు సాధించాడు.

వెనుజులాలో టెన్నిస్ పోటీలు

రామనాథన్ కృష్ణన్ ఓటమి

కర్కాస్, వెనుజులా, మార్చి 26 : ఇక్కడ అల్కనిరా లాన్ టెన్నిస్ క్లబ్ అంతర్జాతీయ పోటీలు సెమీఫైనల్స్‌లో ఫ్రెంచ్ ఆటగాడు పియరె బర్ట్రా 8—6, 6—4 స్కోర్‌తో భారతీయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్‌ను వోడించారు.

న్యూజిలాండ్-పాకిస్తాన్ క్రికెట్ పోటీ

కరాచీ, మార్చి 26 : న్యూజిలాండ్—పాకిస్తాన్‌ల మధ్య శనివారంనాడు రావల్పిండిలో ప్రారంభమయ్యే మొదటి క్రికెట్ పోటీలో పాల్గొనే పాకిస్తాన్ జట్టుకు హనీఫ్ మహమ్మద్ నాయకత్వం వహిస్తారు.

భారత్‌కు అమెరికా ఎఫ్-5ఏ జెట్ ఫైటర్లు

న్యూఢిల్లీ, మార్చి 25: ఎఫ్-5ఏ మాదిరి జెట్ ఫైటర్ విమానాలను, చాలా స్కాడ్రన్‌ల మేరకు భారత్ యివ్వనుని అమెరికా కోరుతోంది. అమెరికా అందుకు అనుకూలంగానే ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

సైనిక సహాయ పథకంలో ఈ కోర్కెను చేర్చేందుకు అవకాశాలను పరిశీలిస్తూ ఇక్కడ, అనంతరం వాషింగ్టన్‌లో, చర్చలు కొనసాగాయి. ఈ కోరికను జూలై 1 వ తేదీ నుంచి, ప్రారంభమయ్యే అమెరికా సైనిక సహాయ పథక ఆర్థిక సంవత్సరంలో చేర్చాలని వారు యోచిస్తున్నారని భావిస్తున్నారు.

1965—66 అమెరికా ఆర్థిక సంవత్సరపద్దులో భారత్‌కు పది కోట్ల డాలర్ల సైనిక సహాయం లభ్యం కాగల అవకాశాలున్నాయి. ఇందులో సగం దీర్ఘకాలిక పరపతి సౌకర్యం మీద లభ్యం అవుతాయి.

భారత్ అమెరికాను ఎఫ్-104 మాదిరి జెట్ ఫైటర్లను కూడా కోరనున్నది. అమెరికా సైనిక సహాయం 50 కోట్ల డాలర్ల మేరకు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి.

అమెరికాలో భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ కొద్ది రోజులోనే ఇక్కడకు వస్తున్నట్లు ఈ విషయంలో అవి కృషి ఎంత జరుగుతున్నది విలేకరులకు వివరిస్తారని తెలుస్తోంది. వేరే అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ గత కొద్దివారాలలోనే అనేక సార్లు భారత రక్షణ మంత్రి శ్రీ చవాన్‌తో జరిపిన చర్చలలో ఈ జెట్ ఫైటర్ల విషయం ముఖ్య అంశంఅయినట్లు తెలుస్తోంది.

పాసింజర్ రైలుపై దుండగుల దాడి

పామన్‌వద్ద దుస్సంఘటన

బొంబాయి, మార్చి 25: లక్నో—భూసావల్ పాసింజర్ రైలులోకి, బల్లేలు, తుపాకులు పట్టుకున్న కొందరు దుండగులు జొరబడి ప్రయాణికుల్ని దోచుకోవడానికి ప్రయత్నించారని కేంద్ర రైల్వే విడుదల చేసిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది. ఈ సంఘటన పామన్ రైల్వేస్టేషన్ దగ్గర జరిగింది. ఆ దుండగులు పదిమంది ప్రయాణికులను గాయపరిచారని, లాల్‌పూర్ స్టేషన్ దాటుతోంది గొలుసులాగి పారిపోయారని తెలుస్తున్నది.

"సర్వెవిన్"
బ్రాండ్
పోలిథిన్
ప్లాస్టిక్ సంచులనే
వాడండి
తయారు చేయువారు.
సర్వెల్ ఇండస్ట్రీస్
గౌరీకవరం విజయవాడ-3

కృష్ణ
బాబూమూవీస్
19 1st మైన్ రోడ్
సి.ఐ.టి. కాలనీ
మద్రాసు.4

రసికప్రపంచానికి నావందనాలు
నాపేరు కృష్ణ. 'తేనెమనసులు' చిత్రంలో పేరు
బసవరాజు
సినిమాలో నటించాలన్న ఆశతో ఎన్నాళ్లనుంచో
టెస్ట్ రైటు కొడుతూ కలగంటున్న నాకు నిన్నాళ్లకి
అది రంగురంగుల కలగా ఈస్ట్‌మన్ కలరిలో
నిజమైంది. కాని దానికోసం దర్శకులు, డాన్సుడైరెక్టరు
నాచేత మూడుమాసాలబాటు అక్షరాలా
వ్రేళ్లుచేయించారు. తరవాత నటన నేర్పారు.
డాన్సు నేర్పారు. చివరకి నావేషం ఏవిటంటే అంటే
వ్రేళ్లుమేష్టరే నన్నారు. నటనమాత్రం
వ్రేళ్లులాగే రాకుండా జాగ్రత్తగా శ్రద్ధగా పని
చేశానను కోండి.... మీరందరూ చూసి
బాగోగులు చెప్పేక్షణంకోసం ఆశతో
ఆరాటంతో ఎదురు చూస్తున్నాను.
ఈగాదికి నా శుభాకాంక్షలు
కృష్ణ.
27.3.65

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3.
Editor: S. Sambhu Prasad. Phone; Vijayawada; 272 & 2660.